మీ ఆత్మీయులలో...స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 18-12-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 85 పేజీలు : 8 వెల : 1 రూపాయి

18 నెలల్లో 90 శాతం హామీల అమలు

కార్పొరేషన్ల ఛైర్మన్ల ఎంపికలో మహిళలకు ప్రభుత్వం పెద్దపీట

సీఎం జగన్ మోహన్ రెడ్డి

విజయవాడ: సామాజిక న్యాయానికి బీసీలు ప్రతినిధులని.. అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత కార్పొరేషన్ల ఛైర్మన్లపై ఉందని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మైదానంలో బీసీ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం సందర్భంగా నిర్వహించిన 'బీసీ సంక్రాంతి' సభలో సీఎం జగన్ ప్రసంగించారు. ఇటు ప్రభుత్వం.. అటు బీసీ సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఛైర్మన్లంతా అనుసంధానకర్తలుగా వ్యవహరించాలన్నారు. రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లలో దాదాపు 728 మంది బీసీలకు వివిధ స్థానాలు కల్పించడం ద్వారా ఆ సామాజిక వర్గాలను బలోపేతం చేయడంలో మరో ముందడుగు వేశామన్నారు. కార్పొరేషన్ల ఛైర్మన్ల ఎంపికలో మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని.. ప్రమాణ స్వీకారం చేసిన 56 మంది ఛైర్మన్లలో 29 మంది మహిళలు ఉండడం ఎంతో గర్వంగా భావిస్తున్నట్లు జగన్ తెలిపారు. ఈ బాధ్యతలను ఎంతో పవిత్రంగా భావించాలని సీఎం జగన్ ఆకాంక్షించారు.

కార్పొరేషన్ల వ్యవస్థను ప్రక్షాళన చేయాలి

"నా పాదయాత్రలో అనేక గ్రామాల్లో పర్యటించాను. కార్పొరేషన్ల ద్వారా మేలు జరిగిందని ఎక్కడా ఒక్కరు కూడా నాతో చెప్పలేదు. పొరపాటున ఎక్కడైనా మేలు జరిగితే.. అది కచ్చితంగా అప్పటి ప్రభుత్వ పెద్దలు, జన్మభూమి కమిటీ సభ్యులకు మాత్రమే. తెలుగుదేశం పార్టీ జెండాను మోసినట్లు సర్టిఫికెట్ చూపిస్తే తప్ప ఎలాంటి లబ్ధి చేకూరేది కాదు. కార్పొరేషన్ల వ్యవస్థను పూర్తిగా దిగజార్చారు. ఈ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి. సమూలమైన మార్పులు తీసుకురావాలి. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా ఎలాంటి వివక్ష చూపించకుండా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి. అందుకే కార్పొరేషన్ల వ్యవస్థలో సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టాం. ఈ 18 నెలల కాలంలో 90 శాతం హామీలను నెరవేర్చాం. పేదలు ఎవరైనా సరే వారికి తోడుగా నిలబడేదే అసలైన ప్రభుత్వం. ఆ గురుతర బాధ్యతను దేవుడు నాకు ఇచ్చాడని అనుకుంటున్నాను. 2014లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఏటా బీసీల అభ్యున్నతికి రూ.10వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి.. ఐదేళ్లలో కేవలం రూ.19,320 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. కానీ అధికారం చేపట్టిన 18 నెలల కాలంలోనే బీసీల కోసం రూ.38,519 కోట్లు ఖర్చు చేశాం" అని జగన్ వివరించారు.

ప్రజలను మభ్యపెట్టేందుకే ఉద్యమం..

ప్రసంగంలో రాజధాని అమరావతి ఉద్యమంపై సీఎం జగన్ స్పందించారు. "ఉద్యమం పేరుతో కొంత మంది గత ప్రభుత్వ పెద్దలు ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అమరావతిలో రాజధాని పెట్టాలని ముందుగానే నిర్ణయించారు. రైతుల నుంచి తక్కువ ధరకు వారు కొనుగోలు చేయడమే కాకుండా బినామీల ద్వారా చుట్టు పక్కల ప్రాంతాల్లోని భూములను కొనుగోలు చేశారు. వారి స్వలాభం కోసం ఇన్‌సైడర్ ట్రేడింగ్ చేసి కొనుగోలు చేసిన భూముల ధరలు పడిపోతాయేమోననే భయంతోనే ఇవాళ ఉద్యమం చేస్తున్నారు" అని సీఎం ఆరోపించారు.

పీఎస్ఎల్‌వీ ప్రయోగం విజయవంతం

శ్రీహరికోట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో విజయాన్ని నమోదు చేసింది. నెల్లూరు జిల్లా శ్రీహరి కోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి గురువారం ప్రయోగించిన పీఎస్ఎల్‌వీ సి-50 ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. సీఎంఎస్-01 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ఇస్రో నమ్మిన బంటు అయిన పీఎస్ఎల్వీ వాహక నౌక కౌంట్‌డౌన్ అనంతరం నిప్పులు కక్కుకుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. కేవలం 22 నిమిషాల వ్యవధిలోనే ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశ పెట్టినట్లు ఇస్రో ఛైర్మన్ శివన్ వెల్లడించారు.

11 ఏళ్ల కిందట పంపిన కమ్యూనికేషన్ శాటిలైట్ జీశాట్-12 జీవిత కాలం ముగియడంతో దానిస్థానంలో సీఎంఎస్-01 ఉపగ్రహాన్ని పంపారు. మొత్తం ఏడేళ్ల పాటు ఇది సేవలందించనుంది. సీఎంఎస్-01 ఫ్రీక్వెన్సీ స్పెక్ట్రంలో విస్తరించిన సీ-బ్యాండ్ సేవలను అందించేందుకు ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. దీని పరిమితి భారత్‌తో పాటు, అండమాన్-నికోబార్ దీవులు, లక్షద్వీప్‌లకు విస్తరిస్తుంది. సీఎంఎస్ భారతదేశపు 42వ కమ్యూనికేషన్ ఉపగ్రహం కావడం గమనార్హం. ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఇస్రో ఛైర్మన్ శివన్ సంతోషం వ్యక్తంచేశారు. శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేశారు. కొవిడ్-19 వేళ అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అద్భుతమైన పనితీరు కనబర్చారని కొనియాడారు.

నేడు అర్ధరాత్రి వరకు వెబ్‌ఆప్షన్లకు గడువు..

విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

అమరావతి: ఉపాధ్యాయ బదిలీల్లో వెబ్ ఆప్షన్లను నేడు అర్ధరాత్రి వరకూ నమోదు చేసుకోవచ్చని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ వెల్లడించారు. 18 తేదీ అర్ధరాత్రి నుంచి వెబ్ ఆప్షన్ల ఫ్రీజింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, మొత్తం 16 వేల పోస్టులు బ్లాక్ చేశామని పేర్కొన్నారు. బ్లాకింగ్ ప్రక్రియ లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా 4008 పోస్టులు భర్తీ కాకుండా నిలిచిపోయే పరిస్థితి ఉందని [తరువాయి 2లో..

ఈనెల 24 నుంచి స్థానికులకు టీటీడీ టిక్కెట్లు

తిరుపతి/చిత్తూరు : ఈ నెల 25 నుంచి వైకుంఠ ఏకాదశి దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఈవో జవహర్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారమిక్కడ మాట్లాడుతూ... '24వ తేదీ నుంచి స్థానికులకు టిక్కెట్లు కేటాయిస్తాం. రోజుకు ఏడువేల టిక్కెట్లు స్థానికులకు కేటాయింపు ఉంటుంది. అయితే స్వామివారి కల్యాణం టిక్కెట్లు ఉన్నవారికి డిసెంబర్ 25, 26, జనవరి 1న దర్శనం ఉండదు. ఆ మూడురోజులు సిఫార్సు లేఖలు రద్దు చేశాం. అదే విధంగా గోవింద మాల భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు కూడా ఉండవు. 25వ తేదీ తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి వైకుంఠ ఏకాదశి దర్శనాలు ప్రారంభం అవుతాయి. సామాన్య భక్తులకు ఎనిమిది గంటల నుంచి వైకుంఠ ఏకాదశి దర్శనం [తరువాయి 2లో..

ఇస్రో శాస్త్ర వేత్తలకు సీఎం జగన్ అభినందనలు

అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. పీఎస్ఎల్‌వీ సీ-50 రాకెట్ ప్రయోగం విజయవంతం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్ ప్రయోగాలు విజయవంతం కావాలని సీఎం జగన్ ఆకాంక్షించారు.ఇస్రో మరో మైలురాయిని అధిగమించింది.. పీఎస్ఎల్‌వీ సీ-50 రాకెట్ ప్రయోగాన్ని విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బీబీ హరిచందన్ అభినందించారు. అంతరిక్ష ప్రయోగాల్లో ఇస్రో మరో మైలురాయిని అధిగమించిందని అన్నారు.

కోవిడ్ సమయంలో కూడా ప్రయోగాలను విజయవంతం చేయడం ఇస్రో శాస్త్రవేత్తల అంకిత భావానికి నిదర్శనమని కొనియాడారు. భవిష్యత్‌లో ఇస్రో మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని గవర్నర్ ఆకాంక్షించారు.

విశాఖను పారిశ్రామిక ప్రగతికి చిరునామాగా నిలిపేందుకు కృషి

- పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ని కలిసిన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు
- విశాఖలో పారిశ్రామిక ప్రగతిపై చర్చించిన మంత్రులు

విశాఖపట్నం : విశాఖను పారిశ్రామిక ప్రగతికి చిరునామాగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక, క్రీడా, యువజనాభివృద్ధి శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గురువారం నాడు విజయవాడ లోని ఏపీ ఎస్ ఎఫ్ ఎల్ కార్యాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డిని పర్యాటక, సాంస్కృతిక, క్రీడా , యువజనాభివృద్ధి శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కలసి పలు అంశాలపై చర్చించారు. "భూమి వరల్డ్ సంస్థ" విశాఖపట్నం జిల్లాలో ఆనందపురం, పద్మనాభం మండలాలలో ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డికి తెలిపారు.

ప్లగ్ అండ్ ప్లే పద్ధతిలో ఎం.ఎస్.ఎం.ఇ. సంస్థలకు ఉపయోగ పడేలా ఏర్పాటు చేయబోయే ఈ పార్కుల ద్వారా రూ.2500 కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, 20 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తాయని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను కూడా తేనున్నారని ఆయన తెలిపారు.

ఈ సంస్థ ఇప్పటికే మహారాష్ట్రలో 50 లక్షల చదరపు అడుగులు సామర్థ్యం గల 2 పార్కులను నిర్వహిస్తుందని, వాటిలో 1400 ఎం.ఎస్.ఎం.ఇ. యూనిట్లు పని చేస్తున్నాయని, 26 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి లభించిందని రూ.3500 కోట్లు టర్నోవర్ సాధించారని తెలిపారు. విశాఖ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, రాబోయే రోజుల్లో మరింత ప్రణాళికా బద్ధంగా పారిశ్రామికాభివృద్ధి జరగనున్నదని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్, భూమి వరల్డ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

కోవిడ్ వాక్సిన్ పంపిణీ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

జిల్లా కలెక్టర్ జె.నివాస్

శ్రీకాకుళం : జిల్లాలో కోవిడ్ వాక్సిన్ పంపిణీకి ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కోవిడ్ వాక్సిన్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం గురువారం జరిగింది. జిల్లా కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ వాక్సిన్ ఇచ్చేవారికి సరైన శిక్షణ ఇవ్వాలన్నారు. వాక్సినేషన్ పాయింట్ లను పక్కాగా గుర్తించాలని ఆయన స్పష్టం చేసారు. వాక్సిన్ బాక్సులను పిహెచ్చిల నుండి గ్రామ సచివాలయం వరకు రవాణా చేయాలని, అందుకు తగిన రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. వాక్సిన్ మొదటి ప్రాధాన్యత హెల్త్ కేర్ వర్కర్లకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో 20 వేల మంది ఉంటారని అంచనా ఉందని చెప్పారు. రెండవ దశలో ఫ్రంట్ లైన్ వర్కర్లుగా ఉన్న పోలీసు, పారిశుద్ధ్య కార్మికులు, ఇతర ప్రభావిత వ్యక్తులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 15 వేల మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. 50 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఇతర రుగ్మతలతో ఉన్నవారు, 50 సంవత్సరాల వయస్సు పైబడిన వారిని మూడవ దశలో తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 30 శాతం జనాభా, 5 లక్షల వరకు ఉంటారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ఆయా వర్గాల డేటా బేస్ పక్కాగా ఉండాలని ఆయన ఆదేశించారు. జాబితాలో పేరు ఉన్నవారికి మాత్రమే వాక్సిన్ వేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు. ఎన్నికల పోలింగ్ నిర్వహించిన విధంగా పకడ్బందీగా వాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. జాబితాలోకి అనవసరపు పేర్లు ఉంటే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

మూడవ గ్రామ స్థాయిలో వాక్సిన్ ఇచ్చే ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వాక్సిన్ పంపిణీ సమయంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ఉండాలని, ఇపిడిసిఎల్ ఎస్ఇ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి వాక్సిన్ పాయింట్ వద్ద వేచి ఉండే గది, అబ్జర్వేషన్ రూమ్ ఉండాలని అక్కడ విధిగా ఒక ఆశా కార్యకర్త ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వాక్సిన్ దుష్ప్రభావాలు చూపిస్తే అందుకు తగిన చికిత్స అందించుటకు అవసరమైన వైద్యులతో ఒక కేంద్రం అందుబాటులో ఉండాలని సూచించారు. ఏరియా ఆసుపత్రిలో 10 బెడ్లు, బోధన ఆసుపత్రిలో 20 బెడ్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

అవసరమైన అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉండాలని, ఐస్ బాక్స్ లు సరిపడినంత ఉండాలని, అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. స్వయం సహాయక బృందాలు, అంగన్వాడి, తదితర వర్గాల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు, సహాయ కలెక్టర్ ఎం.నవీన్, డిఎంహెచ్ఓ కె.సి.నాయక్, ఏఎస్పీ పి.సోమశేఖర్, డిఎస్పీలు సి.హెచ్.జి.వి.కె.ప్రసాద్, మహేంద్ర, ఆరోగ్య శాఖ అధికారులు డా.బి.జగన్నాథ రావు, డా. కె.అప్పారావు, డా. ఎన్. అనురాధ, డా.ఎల్. భారతి కుమారి దేవి, డా. కృష్ణ మోహన్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.ఏ.కృష్ణ మూర్తి, ఆర్ఎంఓ డా.ఆర్. అరవింద్, డిసిహెచ్ఎస్ డా.బి.సూర్యారావు, డిటిసి డా.వడ్డి సుందర్, ఎమ్. హెచ్.ఓ డా.ఎం.వెంకట రావు, డిఎంఓ జి.వీర్రాజు, డిఆర్డిఏ పిడి బి.శాంతి శ్రీ, ఇపిడిసిఎల్ ఎస్ఇ ఎన్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

నేడు అర్ధరాత్రి వరకు వెబ్‌ఆప్షన్లకు గడువు..

ఆయన వివరించారు.

మొత్తంగా ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియ కోసం 74, 418 మంది ఐచ్ఛికాలను ఇచ్చారని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలతో విధానపరమైన నిర్ణయాలపై చర్చకు సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ ఫీజులు గత ఏడాది తరహాలోనే ఉండే అవకాశముందని, తుది నిర్ణయం త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ షెడ్యూలును రేపు ప్రకటిస్తామని మంత్రి సురేష్ వెల్లడించారు.

ఈనెల 24 నుంచి స్థానికులకు టీటీడీ టిక్కెట్లు

ప్రారంభం అవుతుంది' అని తెలిపారు. కాగా శ్రీవారి దర్శనంలో తమకూ ప్రత్యేక కోటా కల్పించాలని మూడు దశాబ్దాలుగా స్థానికులు(చిత్తూరు జిల్లా) విజ్ఞప్తిని టీటీడీ ఆమోదించిన విషయం తెలిసిందే

గౌతమబుద్ధుడు భోదనలు మానవాళికి మార్గదర్శకాలు

- భౌద్ద బిక్షువు ధమ్మానంద భక్షేజి

ములగాడ: ఆధ్యాత్మిక గురువు, భౌద్దధర్మానికి మూల కారకులు భౌద్ధులందరూ మహా బుద్ధిడిగా కీర్తింపబడే బుద్ధుని భోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకాలని భౌద్ద బిక్షువు ధమ్మానంద భక్షేజి పేర్కొన్నారు. గురువారం మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల సమీపంలోని రావిచెట్టు వద్ద గౌతమబుద్ధుడు విగ్రహాన్ని ప్రతిష్టించారు. స్థానిక భౌద్ద భోదనల విశ్వాసకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భౌద్ద బిక్షువు ధమ్మానంద భక్షేజి పాల్గొని మాట్లాడుతూ భౌద్ద మత ఔన్నత్యాన్ని వివరించారు. కపిలవస్తు దేశానికి చెందిన లుంబిని పట్టణంలో క్రీ.పూ. 563నుంచి 483 మద్యలో తండ్రి శుద్ధోధనుడు, తల్లి మహామాయాలకు జన్మించిన గౌతమ భుద్ధుడు ధర్మ సంస్థాపనకోసం రాజ భోగాలనుంచి నిష్క్రమించి సన్యాసి జీవితం ప్రారంభించారని, గౌతమ సిద్ధార్ధుడుగా పిలవబడే గౌతమ బుద్ధుడు ఆధ్యాత్మిక గురువుగా భౌద్ద దర్మానికి మూలపురుషుడైయ్యాడని అన్నారు. విభిన్న సామాజిక వర్గాలకు చెందిన ప్రజలకు తన సిద్దాంతాలను భోదించేవాడని ఆయన భోధనలు మానవాళికి ఎంతో అవసరమని అన్నారు.“ నేను” అని నిరంతరం కలిగే భావన ఒక “భ్రమ” అని, అజ్ఞానం కారణంగా అన్ని జీవులు దు:ఖానికి గురి అవుతున్నాయని బుద్ధుని భోదనలతో అవగతమవుతుందని అన్నారు. అయితే భారతదేశంలో పుట్టిన భౌద్ద మతాన్ని హైందవులు నాశినానికి ఒడిగట్టారని, ప్రస్తుతం చైనాలో భౌద్దమతం విరాజిల్లుతుందని, అందుకే ఆదేశం అన్ని విధాలుగా ముందుందని అన్నారు. ధర్మం చరణం గచ్ఛామి అంటూ బుద్ధిని భోదనలను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు సామాజిక వర్గాలకు చెందిన నేతలు కాకర రమణ, రజియాబేగం, దేవుపల్లి సుశీల, భౌద్ద మత విశ్వాసకులు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ లో ఆడ శిశువు జననం

కాట్రేనికోన : కాట్రేనికోనమండలం లో పల్లంకుర్రు పంచాయతీ పరిధిలోని ఐ.చెరువుకు చెందిన దొండపాటి సత్యనారాయణమ్మ 25 సం పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ లో ఆస్పత్రికి తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో అంబులెన్స్ లో ఆడ శిశువు కు జన్మనిచ్చింది. సిబ్బంది సహాయంతో సుఖప్రసవం జరిగింది. తల్లి బిడ్డ క్షేమం గా ఉన్నానంతరం కాట్రేనికోన ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.

శ్రీకాకుళం జిల్లా కలక్టర్ జె.నివాస్, శ్రీకాకుళం నగర పురపాలక కమిషనర్ నల్లనయ్య అదేశల మేరకు శ్రీకాకుళం నగరంలో స్థానిక సాయిగిరి సమీపంలో కాలువలోని గుర్రపు డెక్కలును, మిట్ట మట్టిని తొలగించి శుభ్రపరస్తున్న నగరపాలక సంస్థ సిబ్బంది.

అంగన్వాడీలకు కోవిడ్ పరీక్షలు

విశాఖపట్నం : ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 పరిధి లో అంగన్వాడీ వర్కర్స్ గా విదులు నిర్వహిస్తున్న వారికి గురువారం ఉదయం కోవిడ్ నిర్ధారణ పరిక్షలు నిర్వహించారు .

ఈమేరకు ఆర్ .అండ్ .బి కూడలి ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 ఆర్ .పి పేట వైద్యులు కాశీ విశ్వనాధ్ సుమారు 50 మంది కి శ్వాబ్ పరిక్షలు నిర్వహించారు .

కార్యక్రమంలో సచివాలయం ఎ .ఎన్ .ఎం లు అనితా , రమాదేవి తదితరులు పాల్గున్నారు .

బీసీ యాత కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రముఖ న్యాయవాది అండి బోయిన లక్ష్మీ ప్రమాణ స్వీకారం

గాజువాక : బీసీ యాత కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రముఖ న్యాయవాది అండి బోయిన లక్ష్మీ ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా బి సి వర్గాలకు పెద్దపీట వేస్తూ వివిధ కులాల చైర్మన్లను, డైరెక్టర్ల నియమించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా గురువారం, విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో బీసీ చైర్మన్ ల డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నియమితులైన ప్రముఖ న్యాయవాది అండి బోయిన లక్ష్మి బీసీ యాత కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణం స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రులు, రాజ్యసభ సభ్యులు, లోక్ సభ సభ్యులతోపాటు రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, బీసీ మినిస్టర్ వేణు గోపాల్, బి సి చైర్మన్ డైరెక్టర్లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ముల్మినాపై క్లీనికల్ అధ్యయన ఫలితాలు వెల్లడి

విశాఖపట్నం : జగ్గాలీ ఇండస్ట్రీస్ కు అనుబంధ సంస్థ అయిన జగ్గాలీ హెల్త్ కేర్ ఇటీవలనే తమ అత్యంత ప్రాచుర్యం పొందిన హెల్త్ డ్రింక్ ముల్మినాపై క్లినికల్ అధ్యయన ఫలితాలను వెల్లడించింది. ఈ సందర్భంగా జగ్గలీ ఇండస్ట్రీస్, ఇండియా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ జగ్గాలీ మాట్లాడుతూ కోవిడ్ 19 కన్నా ముందుగానే మేము వ్యాధి నివారణకు నివారణా మార్గంగా పలువురు వ్యక్తులపై రోగ నిరోధక శక్తి వృద్ధి చేసేందుకు ఉన్న పలు మార్గాలను సమీక్షించామన్నారు. ఈ అధ్యయన ఫలితాలు సానుకూల ప్రభావాన్ని రోగ నిరోధక శక్తి మెరుగుపరచడంలో చూపడంతో పాటుగా సీజనల్ వ్యాధులను అడ్డుకోవడంలోనూ తోడ్పడుతున్నాయన్నారు.

మంత్రి కొడాలి నానిపై అభిమానాన్ని చాటుకున్న విజ్ఞాన్ విద్యార్థి నీరజ్

చేతితో వేసిన చిత్రపటం బహుకరణ



గుడివాడ : రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలిశ్రీవెంకటేశ్వరరావు(నాని)పై విజ్ఞాన్ యూనివర్సిటీ బీటెక్ విద్యార్థి సాయినీరజ్ తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. గురువారం గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని కర్నూలుకు చెందిన సాయినీరజ్ కలిశారు. ఈ సందర్భంగా సాయినీరజ్ స్వయంగా తన చేతితో వేసిన చిత్రాన్ని మంత్రి కొడాలి నానికి బహుకరించారు. మంత్రి కొడాలి నానిని కలిసేందుకు ప్రతిరోజూ రాష్ట్ర నలుమూలల నుండి అనేక మంది ప్రజలు వస్తుంటారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతుంటారు. వీరితో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల్లోని అభిమానులు మంత్రి కొడాలి నానిని కలిసి పుష్పగుచ్ఛాలను అందజేస్తూ దుశ్శాలువాలతో సత్కరిస్తుంటారు. కొంత మంది అభిమానులు మాత్రం మంత్రి కొడాలి నానికి చిత్రపటాలను బహుకరిస్తుంటారు. అయితే కర్నూలుకు చెందిన విజ్ఞాన్ యూనివర్సిటీ విద్యార్థి సాయినీరజ్ మాత్రం తన చేతులతో స్వయంగా తీర్చిదిద్దిన మంత్రి కొడాలి నాని చిత్రాన్ని చిత్రపటంగా రూపొందించి మంత్రి కొడాలి నానికి అందజేయడం అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో మంత్రి కొడాలి నాని రూపురేఖలన్నీ స్పష్టంగా కన్పిస్తుండడంతో ఇది అందరి దృష్టినీ విశేషంగా ఆకర్షించింది. ఫొటో చిత్రపటాన్ని తలదన్నేలా చేతి నుండి జాలువారిన మంత్రి కొడాలి నాని చిత్రాన్ని చూసిన ప్రతి ఒక్కరూ సాయినీరజ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా సాయినీరజ్ మాట్లాడుతూ మంత్రి కొడాలి నానిని యువత ఎంతగానో అభిమాని స్తోందని, తన అభిమానాన్ని చిత్రం రూపంలో చూపించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి రావులకొల్లు మల్లేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ రావులకొల్లు సుబ్రహ్మణ్యం, రావులకొల్లు కేశవ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్ మంత్రదండం కాదు: డబ్ల్యూ హెచ్‌వో

మనీలా: కరోనా వైరస్‌ను ఒక్కసారిగా తుడిచిపెట్టేందుకు వ్యాక్సినేమీ మంత్రదండం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ పశ్చిమ పసిఫిక్ ప్రాంతీయ కార్యాలయం గురువారం తెలిపింది. వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిన ఈ తరుణంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని వారు పేర్కొన్నారు. “మనం ఎవరైనా, ఎక్కడ జీవిస్తున్నా ప్రపంచంలో కరోనా వైరస్ ఉన్నంతకాలం మనందరం ప్రమాదంలో ఉన్నట్లే. ఎవరికి వారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకొని, మన చుట్టుపక్కల ఉన్నవారిని సురక్షితంగా ఉంచాలి. కరోనా వైరస్ గురించి భయాందోళనలు లేకుండా అప్రమత్తంగా ఉండాలి. వైద్యనిపుణుల సలహాలు, సూచనలు అనుసరించడం ద్వారానే మనం 2021ను సంతోషంగా ఆహ్వానించగలం” అని డబ్ల్యూహెచ్‌వో రీజినల్ డైరక్టర్ తకేషి కసాయ్ ఒక వర్చువల్ సమావేశంలో తెలిపారు. సంవత్సర కాలంగా విరామం లేకుండా శ్రమిస్తున్న ఆరోగ్య కార్యకర్తల గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. వ్యాక్సిన్‌ను కనుగొనడం సవాలే కానీ దాన్ని ప్రపంచమంతటికీ సరిపోయేలా తయారు చేయడం పెద్ద సవాలని ఆయన పేర్కొన్నారు. మాస్కులు ధరించడం, సామాజికదూరాన్ని పాటించడం, వైరస్ సంక్రమిత ప్రాంతాలకు దూరంగా ఉండటం వంటి వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వైరస్ నుంచి క్షేమంగా ఉండగలుగుతామని ఆయన తెలిపారు. డబ్ల్యూహెచ్‌వో రీజినల్ ఎమర్జెన్సీ డైరక్టర్ ఎకోడ్ కసాయ్ మాట్లాడుతూ.. కొవిడ్-19 ను ఒక్కసారిగా మాయంచేసేందుకు వ్యాక్సిన్ మంత్రదండం కాదన్నారు. ఇప్పటికీ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందన్నారు. ప్రజారోగ్య రక్షణ విషయాల్లో యువత భాగస్వామ్యం ఈ సమయంలో చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ చట్టాల కాపీలను చించిన కేజ్రీవాల్

దిల్లీ: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు సంబంధించిన ప్రతులను దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ చించివేశారు. దేశ రైతులకు తాను ద్రోహం చేయదలచుకోలేదని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. చట్టాల రద్దు కోసం తీర్మానం చేసేందుకు ఏర్పాటు చేసిన అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ఆయన ఈ ప్రతులను చించివేశారు. ఆయనతో పాటు పలువురు ఆప్ ఎమ్మెల్యేలు సైతం ప్రతులను చించివేసి తమ నిరసన తెలియజేశారు.

భాజపా తెచ్చిన చట్టాలు రైతుల కోసం కాదని, ఎన్నికల సమయంలో ఫండ్స్ ఇచ్చే వారి కోసమని కేజ్రీవాల్ ఆరోపించారు. “నేను ఉద్దేశపూర్వకంగా ఈ పనిచేయడం లేదు. రైతులకు ద్రోహం చేయడం ఇష్టం లేకే చేస్తున్నా. చలిగాలుల్లో రోడ్లపై నిద్రిస్తూ హక్కుల కోసం పోరాడుతున్న రైతుల కోసం ఇది చేస్తున్నా” అంటూ ఉద్వేగంగా మాట్లాడారు. ఇప్పటికే 20 మంది రైతులు పోరాటంలో మరణించారని, కేంద్రం ఇంకెప్పుడు మేల్కొంటుందని ప్రశ్నించారు. ఇలానే వదిలేస్తే రైతులు తమ ఇళ్లకు వెళ్లిపోతారని కేంద్రం భావిస్తోందన్నారు. కానీ, 1907లో బ్రిటీష్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఆనాడు రైతులు 9 నెలల పాటు పోరాడిన విషయాన్ని గుర్తుచేసుకోవాలని కేజ్రీవాల్ అన్నారు.

ముత్యాలచీర అలంకరణ లో కన్యకాపరమేశ్వరి



విశాఖపట్నం : పాతనగరం కురుపాం మార్కెట్ ప్రాంతంలో కొలువైయున్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం లో మార్గశిరమాసంలో మొదటి గురువారం సందర్భంగా అమ్మవారికి విషేశ అభిషేకాలు, అర్చన విషేశ పూజలు నిర్వహించి అమ్మవారికి ముత్యాలచీర అలంకరణ జేసి భక్తులకు దర్శనం కల్గించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయం గర్భగుడిలో కన్యకాపరమేశ్వరి అమ్మవారి మూలవిరాట్ కు తెల్లవారు జామున క్షీరాభీషేకం, వివిధ రకాల పండ్లరసములతో సహా 108 రకాల ద్రవ్యములతో ప్రత్యేక అభిషేకం గావించి పిదప వివిధరకాల పుష్పముల తో లిముత్యాలచీర లో సుందరంగా అలంకరణ జేశారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో మహిళా విభాగం సభ్యులు సామూహిక లలితా సహస్రనామపారాయనం చేశారు. భక్తజనులందరి సంక్షేమార్థం మరియు కరోనా నిర్మూలనార్థం విషేశపూజలు ఆలయ అర్చకులు శ్రీ ఆర్ బి బి కుమార్ శర్మ జేశినట్లు తెలిపారు. కోవిడ్ భయం ప్రజల్లో ఇంకనూ ప్రబలంగా ఉండటంవలన భక్తుల భద్రత దృష్ట్యా ఈ సంవత్సరం మహిళలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించలేదని ఆలయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు పెనుగొండ వెంకట చంద్రశేఖర్, దోమా వెంకట బాలాజి కుమార్ తెలిపారు. భక్తులందరూ తమ తమ ఇళ్ళలోనే అమ్మవారి పూజానంతరం ఆలయంలో అమ్మవారి దర్శనానికి రావాలని సూచించిన విధంగా మాస్క్ లు ధరించి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సామాజిక దూరం పాటించే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు.

ఘనంగా వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు

గాజువాక: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సోదరి, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె వైకాపా నేత వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాజువాక బి సి రోడ్డు టి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద గొండేశి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి విచ్చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ షర్మిల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో అండగా నిలిచారని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ రెండు పార్టీలు కలిసి దుర్మార్గంగా జగన్మోహన్ రెడ్డి ని 16 నెలలు జైలులో పెట్టారని అన్నారు. ఆ తరుణంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 17 మంది ఎమ్మెల్యేలు వైయస్సార్ సిపి పార్టీ లో చేరిన వారందరితో రాజీనామా చేయించి తిరిగి ఎన్నికల్లో పోటీచేయించి 15 నియోజకవర్గాల్లో విజయం సాధించడంలో షర్మిల, జగన్ తల్లి విజయమ్మ ల పాత్ర మరువలేనిది అన్నారు. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు ప్రాణాలు తెగించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం తిరిగి పార్టీ బలోపేతానికి కృషి చేసిన నేత అని కొనియాడారు. ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, రాజకీయంగా ఎన్నో ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో....

జిల్లా వైకాపా విద్యార్థి విభాగం అధ్యక్షుడు తిప్పల వంశీ రెడ్డి, గాజువాక వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి , నేతలు మార్టూపుడి పరదేశి, రాజన్న వెంకటరావు, నక్క వెంకట రమణ, రెడ్డి జగన్నాథ, రాజన్న రామారావు, దొడ్డి రమణ, శ్రీనివాస్ గౌడ్ (వాసు) గంగూరు రోజా రాణి, ఇసుక పట్ల మీరా పలా పెంటారావు ములకలపల్లి వెంకటేష్ ముంతాజ్ బేగం, రమణారెడ్డి, పాము రామశాస్త్రి, మంత్రి మంజుల ,ఈశ్వరి మంత్రి శంకర్ నారాయణ , నూకరాజు, వాసు, తదితరులు పాల్గొన్నారు.

నేల స్వభావానికి అనుగుణంగా నిర్మాణాల ప్రణాళికలు తీర్చిదిద్దాలి

ఐజిసి సదస్సులో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : భారీ నిర్మాణాల సమయంలో నేల స్వభావాన్ని అధ్యయనం చేసి తదనుగుణంగా నిర్మాణాల ప్రణాళిక తీర్చిదిద్దాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం, ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ విశాఖ ప్రాంతీయ కేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ సదస్సు 'ఇండియన్ జియోటెక్నికల్ కాన్ఫరెన్స్ 2020'ని ఆయన ఆన్‌లైన్ విధానంలో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నేల స్వభావాన్ని అధ్యయనం చేసి నిర్మాణం చేపట్టడం వలన అనవసర వ్యయం, వృధాను నివారించడం సాధ్యపడుతుందన్నారు. సిమెంట్ గ్రౌటింగ్ చేసి ఏయూలో చేపట్టిన నిర్మాణం, దీని ద్వారా వనరులను, నిధులను, సమయాన్ని ఆదా చేసిన విధానాన్ని వీసీ ప్రసాద రెడ్డి ఉదహరించారు. జియో టెక్నికల్ సొసైటీ ప్రాంతీయ కేంద్రం చైర్మన్ ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి సదస్సు కన్వీనర్‌గా వ్యవహరిస్తూ సదస్సుకు ప్రతినిధులను ఆహ్వానం పలికారు. సదస్సులో 26 ప్రత్యేక ప్రసంగాలు ఏర్పాటు చేసారన్నారు. 327 పరిశోధన పత్రాలను, 14 టెక్నికల్ సెషన్స్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సదస్సుకు ఆన్‌లైన్‌లో 600 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు.

ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ సాయిల్ మెకానిక్స్ అండ్ జియో టెక్నికల్ ఇంజనీరింగ్(ఐఎస్-ఎస్ఎంజిఇ) అధ్యక్షుడు ఆచార్య చార్లెస్ ఎన్‌జి సదస్సు ప్రత్యేక సంచికను విడుదల చేశారు. ఐఎస్-ఎస్ఎంజిఇ ఉపాధ్యక్షుడు(ఆసియా) ఆచార్య ఇ.సి షిన్, ఐఎస్‌జి అధ్యక్షుడు ఆచార్య జి.ఎల్ శివ కుమార్ బాబు తదితరులు సదస్సు సావనీర్, సాంకేతిక సంచికలను విడుదల చేశారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య టి.వి ప్రవీణ్ విభాగ ప్రత్యేకతను, పరిశోధనల ప్రగతిని వివరించారు. సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య పి.వి.వి సత్యనారాయణ వందన సమర్పణ చేశారు. ఐఐటి గౌహతి సంచాలకులు ఆచ్యా టి.జి సీతారాం 42వ ఐజిఎస్ వార్షిక ప్రసంగాన్ని ' ది క్విటిసెన్స్ ఆఫ్ 25 ఇయర్స్ ఆఫ్ కాంట్రిబ్యూషన్ టు జియోటెక్నికల్ ఇంజనీరింగ్ అంశంపై ప్రసంగించారు. హాంకాంగ్ వర్సిటీ ఆచార్యులు ఆచార్య చార్లెస్, సౌత్ కొరియా ఇంచియాన్ వర్సిటీ ఆచార్యులు ఇ.సి షిన్, ఐఐఎస్‌సి బెంగళూరు ఆచార్యులు జి.ఎస్ శివ కుమార్ బాబు, యుకెలోని కేంబ్రిడ్జి యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య గోపాల్ మాడభూషి, ఐఐటి ముంబాయి ఆచార్యులు దీపాంకర్ చౌదురిలు కీలకోపన్యాసాలను అందించారు.

పి.ఆర్.ఎస్.ఐ నూతన చైర్మన్‌గా పి.ఎల్.కె.మూర్తి



విశాఖపట్నం : జాతీయ ప్రజా సంబంధాల నిపుణుల సంస్థ (పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా) విశాఖ విభాగం 2020-2022 నూతన చైర్మన్ పి.ఎల్.కె.మూర్తి ఎన్నిక య్యారు. వైస్ చైర్మన్‌గా, స్టీల్ ప్లాంట్ కార్పోరేట్ కమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ ఆర్.పి.శర్మ, కార్యదర్శిగా హెచ్‌పిసిఎల్ మేనేజర్ (పబ్లిక్ రిలేషన్)ఎం.కె.వి.ఎల్. నరసింహం, సంయుక్త కార్యదర్శిగా విశాఖ డైరీ ప్రజా సంబం ధాల అధికారి ఎ.గోవిందరావు, కోశాధికారిగా గీతమ్ డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రజా సంబంధాల అధికారి ఎన్.వెంకట నరసింహం ఎన్నిక కాబడ్డారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎన్టీపిసి, మేనేజర్, పబ్లిక్ రిలేషన్సు టి.మల్లయ్య, ఇకో రైల్వే సీనియర్ పి ర్ ఇన్స్పెక్టర్ బి.జయరామ్ ఎన్నిక కాబడ్డారని ఎన్నికల అధికారి కె.రామారావు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని పిఆర్ఎస్ఐ దక్షణ భారత ఉపాధ్యక్షుడు యు.ఎస్. శర్మ, చాప్టర్ సలహదారు ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి గురువారం అభినందించారు.

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చోడవరం: - చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే రవి కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్ - 1, ఎకనామిక్స్ - 1, బోటనీ - 1, హిందీ - 1 పోస్టు ఖాళీగా ఉన్నాయని నేషనల్ ఎలిజిబుల్ టెస్ట్, స్టేట్ లెవెల్ ఎలిజిబుల్ టెస్ట్ లో పాసైన వారు తమ బయోడేటా, విద్యార్హతతో ఈనెల 21లోగా కళాశాల ఆఫీసులో సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ 6 వ వార్డ్ లో గల పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను పరిధిలో స్టేడియం 11కెవి ఫీడర్ సంబంధించిన లైన్ నిర్వహణ పనులు కారణంగా ఈ రోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పిలకవాని పాలెం, కార్ షేడ్, మిధిలపురి ఉడా కాలనీ మెయిన్ రోడ్ తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజనల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ప్రకటనలో తెలిపారు.



మార్గశిర మాసం మొదటి లక్ష్మీవారం సందర్భంగా తొలి పూజ స్థానిక దక్షణ నియోజక వర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ముఖ్యఅతిథి గా శ్రీ శ్రీ శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ఇఓ జ్యోతి మాధవి దంపతులు , బెహర వెంకట రత్నం పాల్గొన్నారు పంచామృత అభిషేకములు అమ్మవారికి చేసి స్వర్ణ కవచం అలంకరించి తదుపరి భక్తులకు దర్శనం ఏర్పాట్లు భాగంగా కరోనా దృష్టిలో ఉంచుకొని మాస్కు ధరించిన వారినిమాత్రమే క్యూలైన్లో మినిమం డిస్టెన్స్ ఉండేలా చేస్తూ అమ్మవారి దర్శించే భాగ్యం ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

అప్పన్న కు ఎన్ఎస్‌టీఎల్ డీఆర్‌డిఓ కాంటాక్ట్ లెస్ శానిటైజర్ మెషిన్ విరాళం

సింహాచలం: శ్రీ సింహాద్రి నాధుని కి ఎన్ఎస్‌టీఎల్ డీఆర్‌డీఓ కు తయారు చేసిన కాంటాక్ట్ లెస్ సానిటైజర్ సుమారు 25 వేల రూపాయలు విలువచేసే మెషిన్ ని ఔట్ స్టాండింగ్ సైంటిస్ట్ డైరెక్టర్ ఎన్ ఎస్ టీ ఎల్ డా'' ఓ ఆర్ నంద గోపాల్ విరాలమిచ్చారు ఈ మెషిన్ ను దేవస్థానం ఈ ఓ వి త్రినాథ్ రావు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ ఆర్ శ్రీహరి ఆలయ పీఆర్ఓ తులరాం ఏఈ ఓఅనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి తన సంస్థ ద్వారా అన్నివిధాలా అదుకొంటాము

కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, 32వ వార్డు వైసీపీ నాయకుడు కందుల నాగరాజు

విశాఖపట్నం : ఆపదలో ఉన్నవారికి తన సంస్థ ద్వారా అన్నివిధాలా అదుకొంటామని కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,32వ వార్డు వైసీపీ నాయకుడు కందుల నాగరాజు తెలిపారు.మాట ఇచ్చినప్రకారం తమ ట్రస్ట్ ద్వారా 32వ వార్డ్ పరిధిలో చనిపోయిన వారి కుటుంబాలకు సహాయం చేస్తున్నట్లు చెప్పారు.వార్డ్ పరిధిలోని వానపల్లి అప్పలనరసమ్మ అనేమహిళ మరణించడంతో ఈ రోజు ఆ కుటుంబసభ్యులను పరామర్శించి వారికీ అండగా ఉంటానని నాగరాజు ధైర్యం చెప్పారు.ఆ కుటుంబ అవసరాల నిమిత్తం బియ్యం,నిత్యావసరాలు అందచేసి అండగా నిలిచారు.మాట తప్పకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేస్తామని నాగరాజు తెలిపారు.ఈ సహాయ కార్యక్రమంలో రమేష్,నీలబాబు,సూరి,హరీష్,దినేష్,సుమంత్,గణేష్,జానకి,మేరీ, విజయ, ఉమాలు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు ప్రకటన నెం. eT-WAT-South-26-2020, తేదీ. 11.12.2020

పని పేరు: వాల్తేరు డివిజన్‌లో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లైను నందు కొత్తపాలెం-జగ్గయ్యపాలెం గేటు జంక్షన్, వడ్లపూడి-దువ్వాడ లైన్లు మధ్యన 12.765 TKM పాడవు కొరకు 52 KG/60 KG రైల్స్ PSC-14 స్లీపర్లుపైన వేయబడియున్న వాటిని కొత్త 60 KG రైల్స్ మరియు PSC-14 స్లీపర్లు తోటి (1660 నెంబర్లు / కి.మీ) పూర్తి ట్రాక్ రిన్యువల్ (ప్రైమరీ) (PQRS)తోపాటు డీప్ స్క్రీనింగ్ మరియు కంకర కుషాన్ పెంచుట. (కి.మీ. 6.109 నుండి కి.మీ. 12.609 వరకు జగ్గయ్యపాలెం గేటు జంక్షన్: EN లైను= 6.50 కి.మీ., కి.మీ. 2.601 నుండి కి.మీ. 4.696 వరకు కొత్తపాలెం-జగ్గయ్యపాలెం: EN లైను=2.095 కి.మీ. కి.మీ. 0.187 నుండి కి.మీ. 4.357 వరకు వడ్లపూడి-దువ్వాడ SPL లైను=4.170 కి.మీ.=మొత్తం పాడవు కి.మీ. 12.765)

సుమారు పని విలువ: ₹ 3,69,14,666.26, బయానా: ₹ 3,34,600/-, పని పూర్తి చేయు కాలం: 12 నెలలు.

టెండరు ముగింపు తేదీ & సమయం: 05.01.2021న 1330 గంటలకు.

పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా ఇట్టి ఇ-టెండర్లు పంపిన మాన్యువల్ ఆఫర్లు అంగీకరించరు.

పై ఇ-టెండర్లు యొక్క పూర్తి సమాచారంతోపాటు ఇ-టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూదవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-424/L/20-21

ఈస్ట్ కోస్ట్ రైల్వే

వాల్తేరు డివిజన్ నందు యాత్రి టికెట్ సువిధ కేంద్ర (YTSK) ఎంపిక మరియు నియామకం కొరకు ప్రకటన

No. WCE/1/PRS/UTS/YTSK-7/2020, Dt.: 03.12.2020

వాల్తేరు డివిజన్ నందలి **అన్ని స్టేషన్లు** వద్ద ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టం (PRS) మరియు అన్ రిజర్వుడ్ టికెటింగ్ సిస్టం (UTS) టెర్మినల్స్ ద్వారా రిజర్వుడ్ మరియు అన్ రిజర్వుడ్ టికెట్లు రెండింటిని జారీ చేయుట కొరకు **యాత్రి టికెట్ సువిధ కేంద్ర (YTSK)** ఎంపికచేయుట మరియు నియామకం కొరకు నిర్ణీత నమూనాలో దరఖాస్తులు కోరబడుచున్నవి. నిర్ధారిత ప్రమాణాలు భర్తీ చేయగల ఆసక్తికల వ్యక్తులు నిర్ణీత నమూనాలో దరఖాస్తులను పూరించి అవసరమైన స్వయం ధృవీకరణ పత్రాలతోపాటు దరఖాస్తు ఫారం ఖరీదు చెల్లించిన వివరాలు జతపరచి సీల్డు కవరులో తాము పనిచేయాలనుకునే **స్టేషన్ పేరు** (దరఖాస్తుదారు ఎక్కడ YTSK స్థాపించదలచినది) తెలియచేస్తు మరియు **సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వారి కార్యాలయం, ఈస్ట్ కోస్ట్ రైల్వే, దోండపర్తి, వాల్తేరు (కమర్షియల్ బ్రాంచి, డివిజన్ రైల్వే మేనేజర్ వారి కార్యాలయ భవనం, వాల్తేరు)** నందు ఉంచిన సీల్డు బాక్సు నందు **20.01.2021**న **1000** గంటల నుంచి **1500** గంటలు మధ్య దరఖాస్తులను చేయవచ్చును.

దరఖాస్తులు దాఖలు చేయుటకు ముగింపు తేదీ & సమయం: **20.01.2021**న **1000** గంటలు నుంచి **1500** గంటలు మధ్య మరియు సీల్డు బాక్సు తెరచు తేదీ సమయం: **20.01.2021**న **1530** గంటలు.

సూచన: పూర్తి వివరములతో కూడిన దరఖాస్తు ఫారంను (బదిలీ చేయబడదు) **సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వారి కార్యాలయం, ఈస్ట్ కోస్ట్ రైల్వే, దొండపర్తి, వాల్తేరు (కమర్షియల్ బ్రాంచి, డివిజన్ రైల్వే మేనేజర్ వారి కార్యాలయ భవనం, వాల్తేరు) వారి నుండి డివిజనల్ క్యాషియర్, ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు** వారిచే జారీ చేయబడిన దరఖాస్తు ఫారం ఒక్కింటికి రూ. 2,360/- (రెండు వేల మూడు వందల అరవై రూపాయలు మాత్రం) దరఖాస్తు ఫారం నిమిత్తం (వాపసు చేయబడదు) చెల్లించిన నగదు రశీదు దాఖలుచేసి **21.12.2020**న **1100** గంటల నుండి **19.01.2021**న **1500** గంటలు వరకు పొందవచ్చును. దరఖాస్తు ఫారం ఖరీదు మనియార్డరు రూపంలో అంగీకరించబడదు.

నియమ & నిబంధల వివరములు, అర్హతా/యోగ్యతలు & దరఖాస్తు నమూనా కొరకు దయచేసి చూడండి వెబ్‌సైట్: www.eastcoastrail.indianrailways.gov.in

PR-423/L/20-21 | సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, వాల్తేరు

32వ వార్డులో షర్మిలమ్మ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం : దక్షిణ నియోజకవర్గం గల 35 వ వార్డులో దుర్గమ్మ గుడి దగ్గర వైసిపి నాయకులు కొలతల శ్రీనివాస ఆధ్వర్యంలో వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ మహంతి గౌరీశంకర్ అధ్యక్షతన వార్డు సీనియర్ నాయకులు గంగాధర్ నిర్వహణలో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడి సోదరి షర్మిలమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస్ గారి తనయుడు ద్రోణంరాజు శ్రీవత్సవ పాల్గొని కేక్ కట్ చేసి అందరికీ బిస్కెట్స్ చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇదే జంక్షన్లో వైసిపి పార్టీ గెలుపు కోసం తన ప్రచారం నిర్వహించిందని అలాగే పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తన అన్నకు తోడుగా పార్టీ బాధ్యతలు స్వీకరించి పార్టీని ఏకతాటిపై నడిపించిన ఘనత షర్మిలమ్మ కే దక్కుతుందని మనందరం పార్టీ అభివృద్ధి కోసం ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు నర్సింగ్రావు రాము శ్రీనివాస్ రెడ్డి త్రినాథ్ చిన్న రమణ తదితరులు పాల్గొన్నారు అలాగే భారీ సంఖ్యలో ద్రోణంరాజు శ్రీనివాస్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

విజయభాను సంపాదకీయం

చిత్తశుద్ధితో కాలుష్య నియంత్రణ

కరోనా వైరస్ మరో దఫా ఈ చలి కాలంలో విజృంభిస్తుందని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీనికి వాయు కాలుష్యం కూడా హేతువుగా ఉంటుందన్నది మరింత ఆందోళన కలిగిస్తున్నది. ప్రధానంగా ఉత్తరాది రాష్ట్రాల్లో వాయుకాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొవిడ్ కేసులు పెరుగనున్నట్లు శాస్త్రజ్ఞులు వెల్లడిస్తున్నారు. ఏటా వాయు కాలుష్య సమస్య పెరుగుతూ శ్వాసకోశ వ్యాధి పీడితులకు కరోనా వైరస్ సోకితే అది అత్యంత ప్రమాదకారిగా పరిణమిస్తుంది. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల్లో ఢిల్లీ ఉన్నది. ఇటీవల ఢిల్లీలోని ఎయిమ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశోధనలో చలికాలంలో శ్వాసకోస వ్యాధులతో ఆస్పత్రులకు వచ్చే చిన్న పిల్లల సంఖ్య ఏటా పెరుగుతోందని తేలటం గమనార్హం. దేశంలో అన్ని రాష్ట్రాల్లో వాయు కాలుష్య పరిస్థితి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల కంటే ఎన్నో రెట్లు హీనంగా ఉన్నట్లు ప్రపంచ ప్రఖ్యాత వైద్య విజ్ఞాన పత్రిక లాన్సెట్ 2017లో తన పరిశోధన పత్రంలో తెలిపింది. ఆ పత్రం ప్రకారం.. దేశవ్యాప్తంగా ఒక్క ఏడాదిలోనే 12.5 లక్షలమంది వాయు కాలుష్యానికి బలయ్యారు. కాలుష్య మరణాలు ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్లో అత్యధికంగా ఉన్నాయని తెలియజేసింది. చికాగో విశ్వవిద్యాలయ నివేదిక ప్రకారం భారతీయ పౌరుని సగటు ఆయుర్దాయం దీర్ఘ కాలం పాటు కాలుష్యానికి గురి కావటం వలన నాలుగేండ్లు తగ్గుతున్నదని తేలింది. గత అక్టోబర్ నెలలో అమెరికాకు చెందిన హెల్త్ ఎఫెక్ట్స్ ఇన్‌స్టిట్యూట్ నివేదిక ప్రకారం 2019లో వాయు కాలుష్య మృతుల సంఖ్య 17లక్షలకు చేరుకున్నది. గత నవంబర్‌లో బ్యాంక్ ఆఫ్ అమెరికా వెలువరించిన తాజా నివేదికలో ప్యారిస్ ఒప్పందంలో పేర్కొన్న కర్బన ఉద్గారాల లక్ష్యాలను చేరుకోలేకపోయిన ప్రపంచ పది నగరాల్లో మనదేశంలో తొమ్మిది ఉన్నాయని పేర్కొన్నది. ప్రపంచవ్యాప్తంగా గాలి, నీరు, శబ్ద కాలుష్యంలో భారతదేశం అత్యంత అధ్వాన్నంగా ఉన్నదని తెలిపింది. ఇటీవలికాలంలో చైనా ప్రభుత్వం తీసుకున్న కాలుష్య నివారణ చర్యల వలన ఈ ఐదు ఆరు ఏండ్లలోనే కాలుష్య తీవ్రత 30 శాతం తగ్గింది. ఒకప్పుడు ఢిల్లీ కంటే అధ్వానంగా ఉన్న బీజింగ్ మెక్సికో నగరాలు ఇప్పుడు ఎంతో మెరుగుపడ్డాయని తెలుస్తున్నది.దేశంలో మొత్తం వాయు కాలుష్యంలో 51శాతం పారిశ్రామిక కాలుష్యం, 27శాతం వాహన కాలుష్యం, 17 శాతం వ్యవసాయ వ్యర్థాల దహనం, ఐదు శాతం బాణసంచా కాల్చడం లాంటివి ముఖ్యమైనవి. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జాబితా ప్రకారమే 65 రకాల ప్రమాదకర, అతి ప్రమాదకర పరిశ్రమలు ఉన్నాయి. పరిశ్రమలు వెదజల్లే రసాయన వాయు, నీటి కాలుష్యాల వలన వ్యవసాయ భూమి పనికిరాకుండా పోతున్నది. దేశంలో ఐఎల్ఓ అంచనా ప్రకా రం.. ఏటా వృత్తి సంబంధిత వ్యాధుల వలన 4.5 లక్షల మంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు.భారత ప్రభుత్వం నాలుగు దశాబ్దాల క్రితమే 1981లో వాయు కాలుష్య నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చింది. ఆ తర్వాత కాలంలో అనేక కాలుష్యసంబంధిత చట్టాలు వచ్చాయి. ఎన్ని చట్టాలు చేసినా కాలుష్యం తగ్గిన సూచనలు కనిపించటం లేదు. పైగా 2020 పర్యావరణ పనితీరు సూచికలో ప్రపంచంలోని 180 దేశాలలో భారతదేశం 168వ స్థానంలో ఉందని ఏల్, కొలంబియా విశ్వవిద్యాలయాల పరిశోధకులు తెలుపటం గమనించదగినది మన పర్యావరణ చట్టాలు పేలవంగా అమలు జరగడానికి కారణాలు అనేకం. పాలకుల్లో లోపించిన చిత్తశుద్ధి, అవినీతి, బంధుప్రీతి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. కాలుష్య నియంత్రణ ఆశించిన స్థాయిలో ఉండాలంటే.. ప్రభుత్వ జోక్యం లేని స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయాలి. చట్టాలను ఉల్లంఘించిన సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజల్లో అవగాహన పెంచాలి. ఈ చర్యలన్నీ ప్రభుత్వం అమలు చేసినప్పుడు మాత్రమే ఆశించిన ఫలితాలు వస్తాయి.

రోబో కప్లర్ సంస్థతో రఘు విద్యాసంస్థలు ఎంఓయూ

ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసిన రెండు సంస్థలు

విజయనగరం : ఇంజనీరింగ్ విద్యార్థులకు అధునాతన సాంకేతికతపై అవగాహన కల్పించే దిశగా రఘు విద్యా సంస్థలు రోబోకప్లర్ సంస్థతో అవగాహన ఒప్పందం చేసుకున్నాయి.

గురువారం కళాశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో రోబోకప్లర్ సంస్థ సిఈఓ ఎం.ప్రవీణ్, రఘు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ శ్రీనివాస్‌లు సంతకాలు చేశారు. ఈ అవగాహన ఒప్పందం ఫలితగా ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన సాంకేతికతను పరిచయం చేయడం, వీటితో పనిచేసే అనుభవాన్ని కల్పించడం సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ డి విభాగం డీన్ డాక్టర్ కె.మోహన రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరవ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఆరవ జోన్ పరిధిలో ఖాళీగా ఉన్న ద్రోణంరాజు సత్యనారాయణ వాణిజ్య సముదాయము(కొత్తది) కొత్తవలస రోడ్డు, పెందుర్తిలో దుకాణం నెం. 01(జనరల్ కేటగిరీలో) మరియు వి.ఎల్.ఎన్. వాణిజ్య సముదాయము, ఆనందపురం రోడ్డు, పెందుర్తిలో దుకాణం నెం. 06(ఎస్.సి.)కు వేలంపాట నిర్వహించనున్నట్లు ఆరవ జోనల్ కమిషనర్ బి.వి.రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ జోన్ కార్యాలయంలో తేది.24-12-2020న ఉదయం 11.00గంటలకు బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున, ఆసక్తిగల వ్యక్తులు/సంస్థలు సదరు బహిరంగ వేలం నందు పాల్గొనవలసినదిగా పత్రికా ప్రకటన ద్వారా కోరారు. పూర్తి వివరాల కొరకు ఆరవ జోన్ కార్యాలయ పర్యవేక్షకుల వారిని పనివేళలలో సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలిపారు.

రింగు వలలు (పర్స్ సీన్స్)తో సముద్ర జలాలలో వేట చేయుట నిషేధించబడినది

విశాఖపట్నం : ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా రింగు వలలు (పర్స్ సీన్స్)తో కొంతమంది మత్స్యకారులు చేపలవేట చేయడం వలన మత్స్యకారుల మధ్య ఘర్షణలు చోటుచేసుకొని ధర్నాలు, ర్యాలీలు నిర్వహించుట ఇటీవల జరిగినది. ఈ విషయముపై జిల్లాలోని తీరప్రాంత మత్స్యశాఖ అభివృద్ధి అధికారులు మరియు సిబ్బంది సర్వే నిర్వహించి విశాఖపట్నం జిల్లాలో 83 రింగు వలలు కలిగి వేట చేస్తున్నట్లు నివేదిక అందజేసిరి. వీటిలో రెండు వలలకు తప్ప మిగతా రింగు వలలకు (81) సముద్రములో వేట చేయుటకు ఎ.పి. ఎమ్.ఎఫ్.ఆర్/ఎమ్. ఎస్ చట్టం ద్వారా మత్స్యశాఖ నుండి అనుమతి ఇచ్చియుండలేదు లేదు. తదుపరి సముద్రము ఒడ్డు నుండి 8 కి.మీ లోపల రింగు వలలతో వేట చేస్తున్నట్లు తెలియవచ్చినది. కావున ప్రస్తుతం ఉన్న ఉద్రిక్తత పరిస్థితులు శాంతి భద్రతల సమస్య దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు వచ్చునంతవరకు రింగు వలను ఉపయోగించి సముద్రములో వేట చేయుట క్రింద కారణాల

దృష్ట్యా నిషేదించడమైనది.

1. ఎ.పి. ఎమ్.ఎఫ్.ఆర్ చట్టం 1995 ప్రకారం అంగుళం కంటే చిన్న వల కన్ను గల ఎటువంటి వలలతో సముద్రములో చేపల వేట చేయరాదు.

2. రిజిస్ట్రేషన్ మరియు సంబంధిత వలతో వేట చేసుకొనుటకు లైసెన్స్ లు పొందకుండా సముద్రములో వేట చేయరాదు.

3. తీరం ఒడ్డు నుండి 8 కి.మీ పరిధి సంప్రదాయ ఇంజన్ లేని బొట్లతో వేట చేయు మత్స్యకారులకు

రిజర్వ్ చేయబడినందున ఈ ప్రాంతములో ఇంజన్ గల /మర పడవలతో వేట

నిషేదించచబడినది. 4. రింగు వలలతో వేట చేయు మత్స్యకారులు మరియు సంప్రదాయ ఇంజన్ లేని బోట్లతో వేట చేసే మత్స్యకారుల మధ్య తరుచుగా ఘర్షణలు చోటుచేసుకొని ఉద్రిక్తంగా మారి శాంతి భద్రతల సమస్యలు తలెత్తి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకొనే పరిస్థితుల దృష్ట్యా మత్స్యకారుల

మధ్య ఉద్రిక్తతలు తగ్గించి శాంతిపూర్వక వాతావరణం కల్పించవలసిన భాధ్యత ప్రభుత్వంపై

ఉన్నందున మరియు కమీషనర్, మత్స్యశాఖ, విజయవాడ వారి నుండి తదుపరి ఉత్తర్వులు

అందినంతవరకు రింగు వలలు/పర్స్ సీన్స్ తో వేట నిషేదించడమైనది.

ప్రభుత్వ ఆదేశాలను అతిక్రమించి /తిరస్కరించి రింగు వలలతో వేట చేసినట్లైనచో మీ యొక్క

బోటు రిజిస్ట్రేషన్/లైసెన్స్ ఎటువంటి తదుపరి నోటీస్ లేకుండా రద్దు చేయబడును. ప్రభుత్వం నుండి మీకు

మత్స్యశాఖ ద్వారా రావలసిన రాయితీలు నిలుపుద చేయబడును. ఎటువంటి ఘర్షణలు, సంఘటనలు

సంభవించునట్లైన దానికి రింగు వలలతో వేట చేసే మత్స్యకారులు పూర్తి భాధ్యత వహించవలసి ఉండును.

ఈ విషయము అత్యంత ప్రాధాన్యత గల విషయముగా భావించవలెను.

సమయం

మధుర భాషణం

మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం
ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట
వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం
జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి
ప్రేమతో కూడిన మధురమైన పలుకులు
నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి
మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు
అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు
కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి
మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును
మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు
మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం
అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు
ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు
మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం
మహనీయులుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం

కవిత రచన :
సి . ప్రతాప్

పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : చవితి సా.5.16; శ్రవణం రా.10.24; రా.వ.2.30ల 4.08.

శుక్రవారం 18-12-2020

మేషం : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిధునం** : ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెం టేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యో గస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్ర బృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరి ష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతరతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ అంత రంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

ధనలక్ష్మి కొలువుండాలంటే ఇలా చేయాలట!!

సంకీర్తన

మార్కెట్లో కూరగాయలకు, షాపింగ్‌లకు వెళ్లి ఏమైనా కొనుగోలు చేసిన తర్వాత మిగితా చిల్లరను జేబులో వేసుకుని ఇంటికి చేరు కుంటారు. రాగానే సామాన్లను హాల్లో పడేసి జేబు లోని చిల్లర తీసి ఎక్కడో ఓ చోట పడేస్తుంటారు. ఇక ఆడవాళ్ల గురించి చెప్పాల్సి వస్తే వీటిని తీసుకుళ్లి నేరుగా పోపు డబ్బాల్లో దాచేస్తారు.

అదీ కాదంటే కూరగాయలు భద్రపరిచే బాస్కెట్ అడుగు భాగంలో పడేస్తారు.

ఎప్పుడైనా డబ్బులు అవసరమైతే పోపు డబ్బాలు, కూరగాయల బాస్కెట్లలో కెలికి వాటిని వాడుకుంటారు.

అయితే ఇలాంటి నిర్వాకాలు అసలు చేయకూడదట. ఎందుకంటే డబ్బులను ఎక్కడ పడితే అక్కడ పడిస్తే లక్ష్మీదేవికి ఆగ్రహం వస్తుందట. ఓ పద్ధతంటూ లేకుండా డబ్బులను ఎక్కడక్కడ వదిలేస్తే లక్ష్మీ ఇంట్లోంచి మెల్లగా జారుకుంటుందట. కాబట్టి ప్రత్యేకించి కొన్ని దిక్కుల్లో మాత్రమే నగదు భద్రం చేసుకోవాలట. అప్పుడే ధనలక్ష్మి ఇంట్లో కొలువుం టుందట. తూర్పు దిక్కులో డబ్బు, లాకర్లు, పశ్చిమ వైపు నగలు పెట్టుకోవాలట. ఉత్తర దిశలో నగలు, డబ్బు కలిపి పెట్టుకోవాలట. నగదును ఎప్పుడూ దక్షిణం వైపు పెట్టకూడదట. అలాగే బాత్రూమ్ ఎదురుగాను డబ్బు భద్రపరిచే లాకర్లు పెట్టరాదట.

అంతే కాకుండా లాకర్‌లో దుమ్ము ధూళిని శుభ్రం చేసుకోవాలట.

బీరువాల్లో కొందరు లక్ష్మీదేవి ప్రతిమలు, బొమ్మలు ఉంచుతారు.

అలాంటి వాళ్లు మాత్రం లక్ష్మీ పక్కన రెండు ఏనుగులు ఉండే రూపాలను మాత్రమే పెట్టుకోవాలి. ఇంట్లో లక్ష్మీదేవి వెండి విగ్రహాలను, శ్రీ యంత్రాలను ఉంచుకుంటే సంపదకు కొలువే ఉండదట.

లివింగ్ రూమ్‌లో వాటర్ ఫౌంటెయిన్‌ను ఆగ్నేయ దిశలో పెట్టుకోవాలట.

దాని పక్కనే ఆక్వేరియాన్ని ఏర్పాటు చేసుకుని డ్రాగన్ ఫిష్ పెంచుకుంటే సిరిసంపదలు వెల్లు విరుస్తాయట.

హుకుంపేట లో టీడీపీ రాస్తారోకో

వైసీపీ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగలక తప్పదు : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి రైతుల ఆందోళనకు మద్దతుగా హుకుంపేట మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అమరావతి రాష్ట్ర రాజధాని రైతులు వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని అమరావతి రైతుల ఆందోళన నేటికి ఒక సంవత్సరం కావస్తుంది అని రైతుల గోడు వినకపోతే ఆ ప్రభుత్వాలకు పుట్టగతులుండవని దేశానికి అన్నం పెట్టే రైతు పై వైసీపీ ప్రభుత్వం ఉక్కుపాదం పెట్టే విధంగా ప్రభుత్వ తీరు ఉందని రైతులకు అండగా ఉంటానని చెబుతూ అధికారం లోకి వచ్చినా వైసీపీ ప్రభుత్వం రైతులకు పూర్తిగా మోసం చేస్తుందని కచ్చితంగా ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని రాష్ట్ర రాజధాని అమరావతిని కూడా అభివృద్ధి చేసింది ఏమీ లేదని నాటి ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు హయాంలోనే అమ రావతిలో అనేక భవనాలు నిర్మించ బడ్డాయి అని రాష్ట్రం విడి పోయిన తర్వాత అమరా వతిలో నూతన భవనాలు నిర్మించడానికి రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ అమరా వతి రాజధాని నిర్మించి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిం చిన ఏకైక నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని గిరిజనులకు బడుగు బలహీన వర్గాలకు రాష్ట్ర ప్రజలకు రైతులకు అండగా ఉండే పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీ అని ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అమరావతి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దేశం పార్టీ మండల అధ్యక్షులు తులసీరావు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ నాయకులు బొర్రా నాగరాజు. జిల్లా పార్టీ నాయకులు బకురు వెంకట రమణ రాజు.. అరకు పార్లమెంటరీ (టిఎన్ఎస్ఎఫ్) అధ్యక్షులు తమర్ల సత్యనారాయణ. మాజీ జీసీసీ చైర్మన్. శెట్టి లక్ష్మణుడు. (జెడ్ పిటిసి) సి అభ్యర్థి సాగర సుబ్బారావు (ఎంపిటిసి) అభ్యర్థులు కొమ్మ రమ సాగర సత్యవతి లక్ష్మి శశి భూషణ్ నాయుడు అలాగే తెలుగు దేశం పార్టీ నాయకులు కూడా వెంకటరావు. సూర్యకాంతం. పాంగి పాండురంగ స్వామి. లక్ష్మాయ్యా. సాగర్. తదితరులు పాల్గొన్నారు.

2200 కేజీల గంజాయి పట్టివేత

పట్టుబడిన గంజాయి నిందితులు

మాకవరపాలెం : అక్రమంగా తరలిస్తున్న 2200 కేజీల గంజాయిని పట్టుకున్నామని కొత్తకోట సిఐ లక్ష్మణమూర్తి తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముందస్తు అందిన సమాచారం మేరకు మాకవరపాలెం ఎస్సై కరక రాము ఆధ్వర్యంలో మాకవరపాలెం తహశీల్దార్ కార్యాలయం ఎదుట వాహనాల తనిఖీలు చేస్తుండగా ఐచర్ వాహనంలో 2200 కేజీల గంజాయి పట్టుబడిందని తెలిపారు. గంజాయితో ప్రమేయం ఉన్న తెలంగాణా రాష్ట్రం నల్లగొండ జిల్లా నారేడుగుమ్మ మండలం పెదముంగల్ గ్రామానికి చెందిన చింతాల సురేష్(37), తూర్పుగోదావరి జిల్లా రౌతులపూడి మండలం పైడిపాల గ్రామానికి చెందిన తీగల శేషు (37)లను అరెస్టు చేయడం జరిగిందన్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.1.30కోట్లు ఉంటుందని అంచనా వేశామన్నారు. ఈ దాడుల్లో మాకవరపాలెం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మూడు రాజధానులకు వ్యతిరేకంగా

చోడవరంలో టీడీపీ నాయకులు నిరసన

చోడవరం కొత్తూరు జంక్షన్ వద్ద బైఠాయించిన టీడీపీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు టీడీపీ శ్రేణులు

చోడవరం : - రాష్ట్రంలో మూడు రాజధానుల కు వ్యతి రేకంగా చోడవరం పట్టణంలోని టిడిపి నాయకులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. బత్తుల తాతయ్య బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వర రావు, స్థానిక టిడిపి శ్రేణులు పాల్గొని సంఘీభావ వ్యక్తం చేశారు. చోడవరం టిడిపి కార్యాలయం నుండి ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి కొత్తూరు జంక్షన్ లో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల అంశాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ పెదబాబు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు కని శెట్టి మత్స్య రాజు, మాజీ జెడ్పీటీసీ కో ఆప్షన్ సభ్యులు జీ శ్రీరామ్ మూర్తి (జోసెఫ్), మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నా గంగాధర్, దొడ్డి కిషోర్, ముడుసు గోవిందా, పూతి కోటేశ్వరరావు, సిరిసిల్ల సత్య రావు, భూతనాథ నాని కుమార్, వేగి శ్రీనివాసరావు, వేగి ముత్యాల నాయుడు, త్రినాధ్, టిడిపి అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

చోడవరం మెయిన్ రోడ్ లో నిరసన ప్రదర్శన చేస్తున్న టీడీపీ నాయకులు

అందుబాటులో లేని అధికారి

అచ్యుతాపురం : గ్రామ సమస్యలు పరిష్కరించాల్సిన అధికారి ప్రజలకు అందు బాటులో లేకుండా గ్రామ సమస్యలు పట్టించుకోవడం లేదని వైసిపి నాయకులు, మాజీ సర్పంచ్ చిన్ని శ్రీనివాస రావు అన్నారు. మండలంలో ఉప్పవరం గ్రామంలో కార్య దర్శి ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ఆయన గురువారం ఆరోపించారు. గ్రామంలో మంచినీటిని సర ఫరా చేసే మోటారు మరమ్మ త్తులకు గురై వారం రోజులవుతున్నందని దీనిపై కార్యదర్శికి సమచారం ఇద్దామంటే అందుబాటులో లేరన్నారు.

రహదారి..గోడ సమస్య పరిష్కరించాలని కమిషనర్ కు వినతి

గాజువాక : జీవీఎంసీ 68 వ వార్డు గుడివాడ అప్పన్న కాలనీలో గల రహదారి, ఎ పి ట్రాన్స్కో గోడ సమస్యలను పరిష్కరిం చాలని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కమిషనర్ సృజనకు వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో కాలనీ పెద్దలు జీవీఎంసీ కమిషనర్ కార్యా లయంలో కమిషనర్ ను కలిసి సమస్య లను వివరించారు. కమిషనర్ సృజన సానుకూలంగా స్పందిం చారని సమస్య ను పరిష్క రించేందుకు చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చినట్లు గుడివాడ లతీశ్ తెలిపారు.

ఘనంగా వై.ఎస్.షర్మిల జన్మదిన వేడుకలు

భీమునిపట్నం: వైసిపి భీమిలి యువజన విభాగ అధ్యక్షుడు బింగి హరికిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో వై.ఎస్ షర్మిల జన్మదినం సందర్భంగా వి కేర్ యు అనాథ ఆశ్రమం లో కేక్ కట్ చే సారు. అనంతరం పిల్లలకు స్నాక్స్ అందజేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్ ప్రభాకర్ నాయుడు, విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు కొయ్య రామకృష్ణ యువజన నాయకులు కొంకి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానం తో రోడ్డు వేసుకుంటున్న పూలగుడ గ్రామస్తులు

అనంతగిరి : బొర్ర పంచాయతీ పూలుగుడ గ్రామస్తులు శ్రమదానంతో రోడ్డు మరమ్మతు.. గ్రామస్తులు మాట్లాడుతూ మా బొర్ర పంచాయతీలో బొర్ర గుహల ద్వారా కోట్లాది రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికి నేటికీ సరైన రహదారి సౌకర్యం లేదని తెలిపారు. ఈ విషయాన్ని అరకు ఎమ్మెల్యే శెట్టి. ఫాల్గుణ గారికి విన్నవించినా పట్టించుకోవడం లేదని అన్నారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో మా పూలుగుడ గ్రామం నుంచి 15 కిలోమీటర్ల పాదయాత్ర చేసి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని విమర్శించారు.

కనీసం అంబులెన్స్ వచ్చే అవకాశం కూడా లేదని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు తారు రోడ్డు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కోటీ జాను అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

రెఫరెండానికి సిద్ధమా?: చంద్రబాబు

అమరావతి : రాజధాని అమరావతిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని ఆరోపిస్తున్న వైకాపా నేతలు.. అధికారంలోకి వచ్చిన 18నెలల్లో ఏం చేశారని తెదేపా అధినేత చంద్రబాబు ప్రశ్నించారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా అమరావతి ఉద్యమం జరగుతోందని చెప్పారు. రాజధాని అమరావతి ఉద్యమం ప్రారంభమై నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా రాయపూడిలో నిర్వహించిన 'అమరావతి జనభేరి' బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా అమరావతిపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఎండగట్టారు. మూడు రాజధానుల అంశంపై రెఫరెండానికి సిద్ధమా? అని వైకాపా నేతలను ప్రశ్నించారు. మూడు రాజధానులకు ప్రజలు ఓటేస్తే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు.

జగన్ రెడ్డీ.. నా దగ్గర నీ తెలివితేటలు పనిచేయవు..

"శంకుస్థాపన స్థలాన్ని చూస్తే కడుపు తరుక్కుపోయింది. వైకాపా నేతలు కళ్లు తెరిచి అమరావతి ఉద్యమాన్ని చూడాలి. పోరాడుతున్న రైతులు, మహిళలను వ్యాపారులంటారా?ఉద్యమకారులను బూటు కాలితో తంతారా? జుట్టు, దుస్తులు పట్టుకుని లాగుతారా?ద్రౌపది వస్త్రాన్ని లాగినందుకు కౌరవ సామ్రాజ్యం నాశనమైంది. అమరావతిని ఎడారి, శ్మశానం అన్నవాళ్లకు బుద్ధి ఉందా? ఒకసారి అవకాశం అడిగితే ప్రజలిచ్చారు.. కానీ ఇదే వైకాపాకు చివరిసారి అవుతుంది. ఈ ప్రభుత్వానికి రాజధాని మహిళల శాపం తగలక తప్పదు. ఒక సామాజికవర్గంలో పుట్టడం నా తప్పా? ఈ రాష్ట్రానికి సంపద సృష్టించాలనుకోవడం నా తప్పా? ఈ వేదికపై ఉన్న నాయకులందరిదీ ఒకే కులమా? ప్రభుత్వాలు శాశ్వతం కాదు. జగన్‌రెడ్డీ.. నా దగ్గర నీ తెలివితేటలు పనిచేయవు.

విశాఖలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగింది. ఒక్కసారి అవకాశమంటూ వైకాపా నేతలు ప్రజల్ని ముంచేశారు. జమిలి ఎన్నికలు నిర్వహించాలని ప్రధాని ఆలోచిస్తున్నారు. 20 నెలల్లో ఏమీ చేయని సీఎం జగన్.. మరో 12 నెలల్లో ఏం చేస్తారు? ఆయన తీరుతో పారిశ్రామిక వేత్తలు రాష్ట్రం నుంచి పారిపోయారు. అవసరమైతే ముద్దులు.. లేదంటే పిడిగుద్దులు.. ఇదీ జగన్ వైఖరి. అమరావతిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని ఆరోపించిన నేతలు.. కొండను తవ్వి ఎలుకనూ పట్టుకోలేకపోయారు. జగన్ వన్‌టైమ్ సీఎం.. ఆ పార్టీ ఎమ్మెల్యేలూ వన్‌టైమే. విశాఖలో వేల ఎకరాల ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగింది. పేటీఎం బ్యాచ్ మూడు రాజధానులకు మద్దతుగా అమరావతిలో ఉద్యమం చేస్తోంది. అధికారం నాకు కొత్త కాదు. 14 ఏళ్లు సీఎంగా ఉన్నా. రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసమే పోరాడుతున్నాం. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. ఎస్సీలపైనే అట్రాసిటీ కేసు పెట్టిన ఏకైక సీఎం జగన్. అమరావతి ఉద్యమంలో మరింత మంది భాగస్వాములు కావాలి. జగన్ ఇప్పటికైనా కళ్లు తెరిచి క్షమాపణ చెప్పి అమరావతిని రాజధానిగా కొనసాగించాలి' అని చంద్రబాబు డిమాండ్ చేశారు.

తగరపువలస వాస్తవ్యులు వెంకటేష్ నూతనంగా ప్రారంభించిన మ్యాక్స్ సిసి కెమెరా అమ్మకము మరియు సర్వీసు సెంటర్ ను మణికంఠ స్వీట్ అధినేత ఆదిమూలం నాగరాజు గురువారం ప్రారంభించారు. మొదటి కొనుగోలు డి.సి.ఆర్. ఎలాక్ట్రానిక్స్ అధినేత దుర్గా శేఖర్ కొనుగోలు చేసారు. ఈ కార్యక్రమంలో వి కేర్ యు ప్రతినిది వెంపాడ శ్రీనివాస రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

అమరావతినే రాజధానిగా కొనసాగించాలి
మూడు రాజధానుల నిర్ణయాన్ని వైసీపీ ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలి

రాజధాని రైతులు 365 రోజులుగా ఉద్యమం చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదు : చినరాజప్ప

పెద్దాపురం : అమరావతినే రాజధానిగా కొనసాగిం చాలని మూడు రాజధానుల నిర్ణయాన్ని వైసీపీ ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని రాజధాని రైతులు 365 రోజులుగా ఉద్యమం చేస్తున్నా ప్రభుత్వం స్పందిం చడం లేదని చినరాజప్ప పేర్కొన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతుల త్యాగా లను వైసీపీ ప్రభుత్వం అవ హేళన చేస్తోంది రాజప్ప మండి పడ్డారు. రాజధాని కోసం తమ ప్రాణ సమానమైన భూములను రైతులు త్యాగం చేశారని జగన్ వ్యక్తిగత ద్వేషం, ధనదాహంతో జగన్ రెడ్డి అమరావతిని చంపేస్తున్నారని రాజప్ప అన్నారు. కేవలం జగన్మోహన్ రెడ్డి స్వార్థ ప్రయోజనాల కోసమే మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నారు. ఈ రోజుకి అనగా డిశంబర్ 17 నాటికీ అమరావతి కోసం రైతుల ఉద్యమం 365 రోజులకు చేరుకోంది. ఈ సందర్భంగా వారికి సంఘీభావం పెద్దాపురం నియోజకవర్గం నందు పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప అధ్వర్యంలో పెద్దాపురం పట్టణం జగ్గంపేట రోడ్డు జంక్షన్ (గుర్రాల సెంటర్) నుండి బైక్ ర్యాలీ నిర్వహించడమైనది. ఈ ర్యాలీ (వయా) దర్గా సెంటర్, శ్రీ వేంకటేశ్వర స్వామి గుడి వీధి, పెద్దాపురం మెయిన్ రోడ్డు మీదుగా మున్సిపల్ సెంటర్, మహారాణి కళాశాల, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి గుడి (పెద్ద ఆంజనేయ స్వామి గుడి), మఠం సెంటర్, క్లాక్ టవర్ జంక్షన్ మీదుగా సామర్లకోట పట్టణ రైల్వే స్టేషన్ వద్ద ర్యాలీ ముగిసినది. ఈ కార్యక్రమంలో పెద్దాపురం నియోజకవర్గ తెలుగుదేశం సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు ముఖ్యంగా రైతులు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. అమరావతి ఉద్యమకారులకు పాదాభివందనం.

జై అమరావతి ఉద్యమం భావితరాలకు పోరాట స్ఫూర్తిని అందించింది. ఎత్తిన జెండా దించకుండా, దిక్కులు పిక్కటిల్లేలా జై అమరావతి అంటూ అందుకున్న నినాదం అలుపు లేకుండా ఏడాది పూర్తి చేసుకుంది. రాష్ట్రం కోసం భూమి త్యాగం చేసిన రైతుల పోరాటం వృధాపోదు. విజయం మరెంతో దూరంలో లేదు.

కోవిడ్- 19 వారియర్స్‌లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

స్థానిక ఐటిడిఎ వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కోవిడ్ వారియర్స్‌లు ధర్నా కార్యక్రమం

పాడేరు : కోవిడ్19 వారి యర్స్ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని పాడేరు లోగల స్థానిక (ఐటిడిఎ) వద్ద (ఏఐ వైఎఫ్) ఆధ్వర్యంలో కోవిడ్ వారియర్స్ లు ధర్నా కార్య క్రమం చేపట్టడం జరి గింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దే శించి వారు (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమర్ పాల్గొని మాట్లాడుతూ కోవిడ్- 19 ప్రపంచ వ్యాప్తంగా ప్రజల ప్రాణాల్ని బలి తీసుకొంటున్న టువంటి తరుణములో మన రాష్ట్రంలో కూడా ప్రజల ప్రాణల్ని ఈ యొక్క మహమ్మారి కరోనా నుండి ప్రజలు ప్రాణల్ని కాపాడేటందుకు వైద్య సిబ్బందిలు సరైన సంఖ్యలో లేనందున (వైయస్ఆర్సీపీ) రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్- 19 వారియార్స్ నియామకాలు చేపట్టడం జరిగింది. అయితే ఆగస్టు నెలలో విధుల్లో చేరిననాటి నుండి నేటికి 4 నెలలు గడిచినా ఒక్క నెల జీతాలు కూడా చెల్లించకుండా పూర్తిగా నిర్లక్ష్యాన్ని చూపంచింది. జీతాలు చెల్లించకపోవటమే కాకుండా కరోనా మహమ్మరితో యుద్ధ ప్రాతిపధికిన వైద్య సేవలు అందిచి కుటుంబాల్ని సైతం విడిచిపెట్టి కోవిడ్ కిట్లు ప్రభుత్వం అందిచలేని పరిస్థితి లలో కూడా మా ప్రాణల్ని పణంగా పెట్టి ధైర్యంగా ప్రజలకి స్టాఫ్ నర్సులు వైద్య సేవలు అందించిన వారిని కరోనా వారియర్స్ గా గుర్తించకపోవటమే కాకుండా అర్ధంతరంగా విధుల్లో నుండి తొలగించటం అనేది దుర్మార్గపు చర్యగా బావించాల్సి వస్తుంది అని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకొని అవసరం తీరక వదిలిపెట్టి నట్టు వ్యవహరించటం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న చర్య సరైనది కాదని అన్నారు.అలానే పాడేరు పట్టణంలో అద్దె ఇళ్లకు 50000 వరుకు అడ్వాన్స్ లు చెల్లించి వేళల్లో అద్దెలు కడుతు ఇబ్బందులు పడుతూ వైద్య సేవలు అందించడం జరిగింది. కాబట్టి మమ్మల్ని కరోనా వారియర్స్ గా గుర్తించాలని, వెంటనే విధుల్లోకి తీలుకోవాలని, 4 నెలలు జీతాలు వెంటనే చెల్లించాలని ,ఉద్యోగ భద్రత కల్పించాలనే డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని లేకుంటే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చెప్పట్టడానికి కూడా వెనుకాడబోమని రాష్ట్ర ప్రభుత్వంకి తెలియపరుస్తున్నాం.ఈ కార్యక్రమంలో (ఏఐవైఎఫ్) పాడేరు మండల కార్యదర్శి మున్నా, కోవిడ్ వారియర్స్ నాగ మల్లేశ్వరి,రోజా,బ్యుల,ఝానురూపా,పద్మ,గిరిజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకే ప్రాధాన్యత

- గాజువాక జనసేన పార్టీ ఇంచార్జ్ కోన తాతారావు

గాజువాక: ప్రజా సేవకే జనసేనపార్టీ ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు భాధ్యత నెరవేర్చుతుందని గాజువాక జనసేన పార్టీ ఇంచార్జ్ కోన తాతారావు పేర్కొన్నారు. జీవీఎంసీ 65 వ రాజీవ్ మార్గ్ భానోజి కాలనీ సత్తేమ్మ తల్లి ఆలయ సమీపంలో గత కొన్నేళ్లుగా నివాసముంటున్న చుక్క వరలమ్మ ఇల్లు గత నెలలో కురిసిన భారీవర్షాలకు ప్రమాదానికి గురైంది. ఇంటి పక్కనే ఉన్న గోడ కూలి ఇంటిమీద పడడంతో ఇల్లు పూర్తిగా దెబ్బతిని నిస్సహాయస్థితికి చేరుకున్న ఆ పేద కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలిచింది. గురువారం ఆ వార్డు జనసేన , బిజెపి బలుపా కార్పొరేటర్ అభ్యర్థిని రెయ్యి రత్న ఆర్థిక సహాయంతో ఇల్లు నిర్మించుకొనేందుకు అవసరమైన ఫైబర్ సిమెంట్ రేకులు వంటివి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోన తాతారావు పాల్గొని పాల్గొని మాట్లాడుతూ జనసేన పార్టీకి గానీ,శ్రేణులకు గానీ అధికారంతో పని లేదని, ప్రజా సేవే పరమావధిగా భావించే పార్టీ జనసేన పార్టీఅని అన్నారు. ఈ వార్డులో ప్రజలకు ఏకష్టమొచ్చినా వారికి కన్నీళ్లు తుడుస్తూ నేను ఉన్నానంటూ ఎటువంటి లాభాపేక్ష చూపకుండా సేవా కార్యక్రమాలు అందిస్తున్న రెయ్యి రత్నను అభినందించారు . రేపు జరగబోయే గ్రేటర్ ఎన్నికలలో ఈ వార్డులో జనసేన అభ్యర్థి రెయ్యి రత్నను అత్యధిక మెజార్టీతో ఈ వార్డు ప్రజలు గెలుపించుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. రెయ్యి రత్న మాట్లాడుతూ గత మాసంలో కురిసిన వర్షాలకు గోడకూలి ఇల్లు దెబ్బతినడంతో ఆ బాధిత కుటుంబం తమకు సహాయపడాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రజాసేవ కోసం కాకుండా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతోనే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికయినా ప్రజా సేవ పైనా దృష్టి పెట్టి ఇటువంటి అభాగ్యులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సడే రామారావు మజ్జి వాసు, పేటకంశెట్టి సన్యాసి నాయుడు సీరం రమేష్, జన సైనికులు లవేటి వాసు, కెల్లా జగదీష్, సతీష్ తిలక్ , జయదేవ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాల్లో ఉపాధ్యాయ పోస్టులు బ్లాక్ లో పెట్టడం అన్యాయం

ఫ్యాప్టో నాయకుల పై పెట్టిన కేసును తక్షణమే తొలగించాలి ఫ్యాప్టో ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే కు వినతి పత్రం అందించిన ఫాప్టో నాయకులు..

నర్సీపట్నం : ఎస్ జి టి లకు మాన్యువల్ కౌన్సిలింగ్ పట్టణాల్లో బ్లాక్ చేసిన ఖాళీలను వెంటనే ఓపెన్ చేయాలని ఫ్యాప్టో నాయకుల పై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని నర్సీపట్నం ఫ్యాప్టో నాయకులు స్థానిక ఎమ్మెల్యే పట్ల మా శంకర్ గణేష్ కు వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా వారు విజయభాను ప్రతినిధి తో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల మంది ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. దీంతోపాటు ఉపాధ్యాయులు ఆన్లైన్ లో కౌన్సిలింగ్ చేయడం వలన బార్యా భర్తలు వేర్వేరు ప్రాంతాలకు బదిలీ అయ్యే ప్రమాదం ఉందన్నారు. దీనివల్ల ఈ ప్రమాదం ఉందన్నారు.తద్వారా ఉపాధ్యాయుల కుటుంబ వ్యవస్థ తీవ్రంగా విచ్ఛిన్నం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యమంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకొని ప్రశాంతమైన వాతావరణంలో తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతున్నట్లు నర్సీపట్నం నుండి ఫ్యాక్టో నాయకులు తెలియజేశారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు వీరంతా కలిసి ఆందోళన చేపట్టిన విషయం విదితమే. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారన్నారు.

క్రీడల్లో...'ఆణిముత్యాలు' కావాలి.... దేశానికి వన్నె తేవాలి

- యువ క్రీడాకారులకు.. 'జగనన్న ప్రోత్సాహం అమోఘం'

- వైయస్సార్ టోర్నమెంట్ తో.. స్టార్ క్రికెటర్లగా ఎదగాలి..

- క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన..ఎక్స్ వైసీపీ యూత్ ప్రెసిడెంట్ విల్లూరి భాస్కరరావు

విశాఖపట్నం : క్రీడల్లో.. "ఆణిముత్యాలై".. దేశానికి వన్నె తేవాలని..ఎక్స్ వైసిపి యూత్ ప్రెసిడెంట్ విల్లూరి భాస్కరరావు ఆకాంక్షను వ్యక్తం చేశారు...సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా.. నిర్వహించబోతున్న.. వైయస్సార్ క్రికెట్ పోటీల్లో 35 వ వార్డు నుంచి పాల్గొన బోతున్న మూడు క్రికెట్ టీమ్ లకు ఆయన క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. యువ క్రీడాకారులకు జగనన్న ఇస్తోన్న ప్రోత్సాహం అమోఘమని కొనియాడారు. యువతలోని క్రీడా ప్రతిభను వెలుగులోకి తీసుకు వచ్చి వారిని ఆణిముత్యాల్లాంటి క్రీడా కారులుగా తీర్చిదిద్దడం కోసం జగనన్న చేస్తోన్న కృషి ఎనలేని దని.. ప్రశంసించారు. ప్రతిభ ఉన్న యువ క్రీడాకారులకు అద్భుతమైన అవకాశం లభించిందని వ్యాఖ్యానించారు. టోర్నమెంట్లో ప్రతిభను చాటి.. స్టార్ క్రికెటర్లుగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని.. ఆకాంక్షను మరోమారు వ్యక్తం చేశారు. యువ క్రీడాకారులకు.. సహాయ, సహకారాలు అందించ డానికి విల్లూరి భాస్కరరావు అన్నివేళలా సిద్ధంగా ఉంటారని భరోసా ఇచ్చారు.

ఘనంగా వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు

సబ్బవరం : మండల కేంద్రంలో వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి శ్రీ గణేష్‌నగర్ దుర్గానగర్ లో గురువారం వైఎస్ శర్మిల జన్మదిన వేడుకలు వైసీపీ మహిళా నాయకురాలు బంతికోల పద్మ ఆధ్వర్యంలో జరిగాయి మహిళలంతా సమావేశంలో పాల్గొని కేకుని కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు ఈ సందర్భంగా వైసీపీ మహిళానాయకురాలు మాట్లాడుతూ వైఎస్ షర్మిల మహిళల్లో కాని కంతటి ఆదర్శవాది అన్నారు. అంతేకాకుండా ఆమె ధీర ఉక్కు మహిళ అన్నారు జగనన్న జైల్లో ఉన్న జగనన్న వదిలి ఒంటరిగా వైసీపీ పార్టీని నిలబెట్టిన చంద్రబాబు చేస్తున్న దురాగతాలను ఎండగడుతూ ఉక్కు మహిళగా పోరాటం చేసిన ధీర వనిత అన్నారు ఈ కార్యక్రమంలో గోవిందమ్మ,పద్మ, ఎర్రయమ్మ లక్ష్మి, రత్నం,రాధ, శ్రావణి,%్ర% నూకరత్నం, కొండమ్మ దుర్గ, ఆదిలక్ష్మి,పార్వతి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బలిఘట్టం ప్రీమియర్ లీగ్ క్రికెట్ నేడే ప్రారంభం

మొదటి బహుమతి 50 వేలు, రెండవ బహుమతి 25 వేలు, మూడవ బహుమతి 10 వేలు

నర్సీపట్నం : నియోజకవర్గంలోని నర్సీపట్నం మండలం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం గ్రామంలో లో బిపిఎల్ పేరుతో బలిఘట్టం ప్రీమియర్ లీగ్ ను ఏర్పాటు చేస్తున్నారు. దీన్ని ప్రారంభించేందుకు ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ వస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకోవాలనే ఆసక్తి కలవారు ముందుకు రావాలని వారు కోరారు. 9885535656 ఈ నెంబర్ లో సంప్రదించాలని వారు కోరారు. వయసు నిర్ధారణకు సంబంధించి ఆధార్ కార్డు తప్పనిసరిగా చూపించాల్సి ఉంటుంది అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన రైతుల అభివృద్ధికి
అనేక పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నది : డైరెక్టర్ రామ్మోహన్

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన రైతుల అభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న దని ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. రామ్మోహన్ తెలిపారు. బుధవారం పెద్దాపురం మండలం ఆర్ బి పట్నం రైతు భరోసా కేంద్రంలో పెద్దాపురం మండల ఉద్యానవన అధికారిణి ఎన్. సుజాత అధ్యక్షతన రైతు ఉత్పత్తి దారుల సంఘాల ఏర్పాటు, కర్ర పెండలం, ఇతర ఉద్యానవన పంటలపై ఉద్యాన రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన రైతులకు అనేక పథకాలను, రాయితీలను అందజేస్తుందని తెలిపారు. ప్రతీ ఉద్యానవన రైతులు వివిధ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని, తద్వారా లబ్దిని పొందాలని తెలిపారు. ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.వి రమణ మాట్లాడుతూ దుంప రైతులకు అందుబాటులో ఉన్న వివిధ ఆహార శుద్ధి మరియు యాంత్రీకరణ పరికరాల ఉపయోగాలపై రైతులకు అవగాహన కల్పించారు. పెద్దాపురం కర్ర పెండలం దుంప పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త జానకి మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా దుంప పండించే రైతులు పెద్దాపురం మండలంలోనే ఉన్నారని అన్నారు. కర్రపెండలం దుంప సాగులో సమ యానుకూలంగా పాటించవలసిన మెళకువలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు ఎజీఎం నాయుడు పాల్గుని మాట్లాడుతూ ఎఫ్ పిసి ల రిజిస్ట్రేషన్ గురించి, రైతులకు అందుబాటులో ఉన్న వివిధ పథకాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉద్యానవన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ కోఆపరేటివ్ సొసైటీ వ్యవహారంపై చట్టపరంగా దర్యాప్తు జరిపిస్తా

సొసైటీ బాధితులకు న్యాయం జరిగేలా చూస్తా

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని

న్యాయం చేయాలని మంత్రి కొడాలి నానిని కోరుతున్న ఆదర్శ కోఆపరేటివ్ సొసైటీ డీవో, సీవోలు

గుడివాడ : ఆదర్శ కోఆపరేటివ్ సొసైటీ వ్యవహారంపై చట్టపరంగా దర్యాప్తు జరిపించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చెప్పారు. గురువారం గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని ఆదర్శ కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్లో పనిచేస్తున్న డెవలప్మెంట్ ఆఫీసర్ బీ సుశీల, కోఆర్డినేటర్లు తలారి నాగరత్నం, జీ జయ, డీ ప్రజ్ఞ, బీ ఝాన్సీ రాణి, కే మార్తమ్మ, పీ వాణి తదితరులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ పట్టణం గౌరీశంకరపురంలో 2016 డిసెంబర్ 1వ తేదీన ఆదర్శ కోఆపరేటివ్ సొసైటీ బ్రాంచ్ను ఏర్పాటు చేశారన్నారు. గుడివాడ పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన అనేక మంది ప్రజలు సొసైటీలో డిపాజిట్లు చేశారని, మెచ్యూరిటీ గడువు పూర్తయినా తిరిగి చెల్లించడం లేదన్నారు. డిపాజిట్లను తిరిగి ఇవ్వాలని అడిగితే లాక్డౌన్ పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. బ్రాంచిలో ఉద్యోగులను సంప్రదించినా సరైన సమాధానం చెప్పడం లేదన్నారు. బ్రాంచిలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. దాదాపు 40మంది ఏజెంట్లు పేదప్రజల దగ్గర నుండి డబ్బును సేకరించి సొసైటీకి చెల్లించామన్నారు.

డబ్బులు కట్టిన వారంతా ఏజెంట్లపై వత్తిడి తెస్తున్నారని, వీరికి సమాధానం చెప్పలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. సొసైటీ అక్రమాలపై దర్యాప్తు జరిపించి ప్రజలకు, ఏజెంట్లకు న్యాయం చేయాలని వారు కోరారు. దీనిపై మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ సొసైటీ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిగేలా చూస్తానన్నారు. ఏజెంట్లు ఎవరూ అధైర్యపడవద్దని సూచించారు. దర్యాప్తు సందర్భంగా ఏజెంట్లు పూర్తి వివరాలను అందజేయాలని మంత్రి కొడాలి నాని సూచించారు.

వైయస్సార్ జగన్ అన్న శాశ్వత భూ హక్కు

భూ సర్వే వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన ఆర్డీవో కె లక్ష్మి శివజ్యోతి..

పాడేరు: వైయస్సార్ జగన్ అన్న శాశ్వత భూ హక్కు భూ సర్వే లో భాగంగా మీ భూమి మా హామీ వాల్ పోస్టర్ ను గురువారం స్థానిక ఆర్డీవో కే లక్ష్మీ శివ జ్యోతి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడేరు డివిజన్ లో పదకొండు మండలాల లో 2140 రెవెన్యూ గ్రామాలకు గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ సర్వే ఈ నెల 21వ తేదీన ప్రారంభిస్తామని పాడేరు రెవెన్యూ డివిజన్ అధికారి కే లక్ష్మీ శివ జ్యోతి పత్రికా సమావేశంలో వెల్లడించారు. మొట్టమొదటగా విశాఖ జిల్లాలోని భీమిలి మండలం ఆర్ వై అగ్రహారంలో ప్రారంభమైనట్లు ఆమె తెలిపారు. పాడేరు డివిజన్ లో మండలానికి ఒక గ్రామం ఎంచుకొని రీ సర్వే ప్రారంభిస్తామని అన్నారు. మొదటిగా చింతపల్లి మండలం బాలాజీ పేట గ్రామంలో ప్రారంభిస్తామని జనవరి మొదటి వారం నుండి మండలాలకు సంబంధించి 11 మండలాల్లో 11 గ్రామాలకు ఈ సర్వే ప్రారంభిస్తామని అన్నారు. మొత్తం 2140 గ్రామాలకూ మూడు విడతలుగా విభజించి మొదటి విడతగా జనవరి 2 నుండి జూన్ 21వ తేదీ జూలై 21 నుండి డిసెంబర్ 21 రెండవ విడతగా జనవరి 2022 నుండి జూలై 22 వరకూ రీ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. మొదటి విడతగా 708 రెవెన్యూ గ్రామాలు రెండో విడతగా 707 మూడో విడతగా 725 రెవిన్యూ గ్రామాలలో రీ సర్వే మొదలుపెడతామని అన్నారు. ఈ రీ సర్వే కార్యక్రమంలో అధునాతన టెక్నాలజీతో కోర్స్ డ్రోన్లను వినియోగించి సర్వే నిర్వహిస్తామని అన్నారు. కోర్సు బాక్స్ స్టేషన్ ముంచంగిపుట్టు మండలం లో ఉంటుందని అన్నారు. ఇందులో భాగంగా ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్ వర్క్ లను మొదటి విడత గ్రామాలకు పూర్తి చేయడం అయిందని అన్నారు. భూ వివాదాలు భూ సమస్యలు తలెత్తకుండా తహసిల్దార్ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని మీ భూమి మీ హక్కు మా హామీ జగనన్న ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అంతకు ముందు ఆమె ముంచంగిపుట్టు తహసీల్దార్ కార్యాలయం లో కోర్స్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ ఎస్ ఎం ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రముఖ సంఘసేవకులు డా బి.తాతారావు ను పరామర్శించిన మాజీ హై కోర్ట్ జడ్జ్ బాలయోగి..

అక్కయ్యపాలెం : ప్రముఖ సంఘసేవకులు ప్రముఖ ఈ ఎన్ టి వైద్యులు బోనీ తాతారావు గారి తల్లి బోని దేవుడమ్మ ఇటీవలే మరణించిడంతో ప్రముఖులు పరామర్శించారు.ఈ సందర్భంగా హై కోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎన్ బాలయోగి డా బి తాతారావు గారిని పరమర్శిస్తూ తల్లీ రుణం తీర్చుకోలేనిదని,ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించి వారి దీవెనలు తీసుకొని తరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాది వెల్ఫర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఐ ఎం అహమ్మద్ మాట్లాడుతూ కన్న తల్లి పాదాల క్రింద స్వర్గం ఉందని ,తండ్రి స్వర్గ ద్వారమని ,ఈ విషయం మత గ్రంధాలలో ఉందని వారిని సేవించడం ద్వారా దీవెనలు పొందాలని సూచించారు.అనంతరం పేదలకు వస్త్రాలు పంపిణీ చేసారు.డా సువార్త గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి టీచర్స్ నియోజకవర్గం పాకల పాటి రఘువర్మ,పార్వతీపురం మాజీ ఎం పి డి వి జె శంకరరావు,స్నేహ క్లబ్ కార్యదర్శి పున్నారావు,భీమ సేన నుండి చంద్రశేఖర్,రవి సిద్దార్థ,న్యాయవాది వి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ప్రభుత్వం ప్రైవేట్ విద్యా సంస్థలను ఆదుకోవాలి

భీమునిపట్నం. ప్రభుత్వం కరోనా సమయంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ వచ్చిందన్నది విదితమే. కానీ, ప్రైవేటు విద్యాసంస్థలను, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను విస్మరించిందనీ కేథరిన్ విద్యా సంస్థల అధినేత ఆర్. అలీవర్ రాయ్ సి.ఎం జగన్మోహన్ రెడ్డి కి తెలిపారు. ప్రైవేట్ విద్యా సంస్థల అధినేతగా,తక్కువ ఫీజులతో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో విద్యను అందిస్తున్న కూడా ఎవరు కనికరించడం లేదనీ ఆవేదన వ్యక్తంచేశారు. ఆన్లైన్ క్లాసులు చెప్పుదాం అంటే పిల్లలకు ఇంట్లో స్మార్ట్ ఫోన్లు లేక, నెట్వర్క్ సిగ్నల్స్ లేక ఇబ్బందులు పడుతున్నారనీ, యాజమాన్యాలు ఫీజులు వసూలు చేద్దామంటే స్కూల్ లేకుండా ఫీజు ఏంటి అని విద్యార్థులు తల్లి తండ్రులు ప్రశ్నిస్తున్నారనీ చెప్పారు. మొన్నటి వరకు స్కూల్ బస్సులకు ఇఎంఐ ఉండేవి కానీ కానీ ఇప్పుడు ఇఎంఐ లు కట్టవలసిన పరిస్థితులనీ తెలిపారు. ఇప్పటివరకు పాఠశాలలు లేవు కాబట్టి మేము ఫీజు చెల్లించము అన్న తల్లిదండ్రులు అమ్మ ఒడి పథకం తరుపున వచ్చిన డబ్బులు తీసుకొని నేరుగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థలను ఆదుకోవాలనీ,అమ్మ ఒడి పథకం ప్రకారం విడుదల కానున్న డబ్బును 50% నేరుగా స్కూల్ ఖాతాలో వెయ్యాలనీ,కోవిడ్ లాక్ డౌన్ వలన ఎదుర్కొంటున్నదయనీయ పరిస్థితులనుండి ప్రైవేట్ యాజమాన్యాలను, టీచర్ లను ఆదుకోవాలనీ తదితర అంశాలపై సి.ఎంకు ప్రకటన లో తెలిపారు.

అటవీ, వ్యవసాయ ఉత్పత్తులకు జిసిసి గిట్టుబాటు ధరలు ప్రకటించడం లో జాప్యం ఎందుకు?

గిరిజన సంఘం.. డిమాండ్..

పాడేరు : ఆదివా సీలు సేకరిస్తున్న అటవీ,వ్యవసాయ ఉత్పత్తులు కు జి.సి.సి. గిట్టుబాటు ధరలు ప్రకటించాలని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స, డిమాండ్ చేశారు.స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్ష,కార్యదర్శి పి.లాక్కు,కొమ్మ పృద్వి రాజు తో కలిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స మాట్లాడుతూ ఆదివాసీల ప్రధాన జీవన దారమైన అటవీ,వ్యవసాయ ఉత్పత్తులకు రాష్ట్ర ప్రభుత్వం నేటికి గిట్టుబాటు ధరలు ప్రకటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, సంతలో దళారుల వద్ద గిరిజనులు మోస పోతున్నారని ఆరోపించారు. ప్రతి ఏడాది నవంబర్ చివరి వారంలో జి.సి.సి ద్వారా గిట్టుబాటు ధరలు ప్రకటించే సంప్రదాయం ను జి.సి.సి పాటించడం లేదని విమర్శించారు. చింతపండు, సికాయ్,ఉసిరికాయ, కొండ చీపురు, మొదలగు సుమారు 30 రకాల అటవీ,వ్యవసాయ ఉత్పత్తులు ను జి.సి.సి కొనుగోలు చేసేదని,ఈ ఏడాది మాత్రం దళారులకు కొమ్ము కాసేలా జి.సి.సి ఉన్నత అధికారులు వ్యహరిస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా నిమ్మకు నీల్లిఎత్తి నట్లు వ్యహరిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరలు ప్రకటించాలని కోరుతున్నారు.

డిప్యూటీ సీఎం అంజాద్భాషని కలసిన మైనార్టీ నాయకులు

విశాఖపట్నం : డిప్యూటీ సీఎం అంజాద్ బాష ని వైసీపీ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఐ. హెచ్. ఫారూఖీ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ముస్లిం ఎదురుకు0టున్న సమస్యలపై చర్చించారు.

ముక్యంగా గాజువాక బిసి రోడ్డు లో గల ఈద్గా మైదానం మరియు మదర్సా సమస్యను మంత్రి దృష్టికి తీసికు వెళ్ళారు. గాజువాక 66..వార్డు వైసిపి కార్పొరేటర్ అభ్యర్థి అభ్యర్థి షాకత్ అలీ ఈ సమస్యను పరిష్కరించాలని విన్నవించారు ....ఈ సమావేశంలో ఫజులు రెహమాన్, మదీనా బాబు, నాసిర్ తదితరులు పాల్గొన్నారు...

అప్పన్న కు 3.750 కేజీల వెండి అష్టదళ పద్మం సమర్పించిన హై షిప్పింగ్ అధినేత

సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారికి విశాఖ సీతమ్మధార కు చెందిన హై షిప్పింగ్ అధినేత శ్రీనుబాబు దంపతులు 3.750 కేజీల వెండి అష్టదళ పద్మం 2.36 లక్షలు విలువచేసే వస్తువు ను గురువారం నాడు సమర్పించారు ఈ వస్తువును ఇంచార్జ్ కార్యనిర్వాహణాధికారి వి త్రినాథరావు కు ఆలయంలో అందచేశారు. వీరికి అధికారులు స్వామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ప్లాస్టిక్ వినియోగం దాని వలన అనర్ధములు పై సెమినార్

భీమునిపట్నం: భీమిలి మండలం దాక మర్రి గ్రామంలో ఉన్న రఘు ఇంజినీరింగ్ కాలేజీ ఎన్ సి సి అర్మివింగ్ పురుషులు బాలికల విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛత పగ్వాడ కార్యక్రమం నిర్వ హించారు.ఇందులో బాగం గా ప్లాస్టిక్ వినియోగం దాని వలన అనర్ధములు అన్న అంశం పై సెమినార్ నిర్వహించారు దీనికి ముఖ్యవక్త గా డాక్టర్ మురళీ పాల్గొన్నారు. ఈ సెమినార్ లో ప్లాస్టిక్ వినియోగం పై అనర్థాలు వాటివలన జరిగే పర్యా వరణ హాని పై విద్యార్థులకు అవగాహన కలిప్పించారు.ఈ కార్యక్రమం లో రఘు ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీ నివాసు ,ఎన్ సి సి ఆఫీసర్ లెఫ్ట్ నెట్స్ ఎం కృష్ణ కిషోర్ ,సి హెచ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ 2021 అవగాహన కార్యక్రమం

భీమునిపట్నం : జీ వి ఎం సి భీమిలి జోన్ లో స్వచ్ఛ సర్వేక్షన్ 2021 లో భాగము గా జోనల్ కమీషనర్ సి హెచ్ గోవిందరావు ఆదేశాల మేరకు తోటవీది తగరపువలస ఎన్ టి ఆర్ పార్క్ ప్రాంతాల్లో పలు అవగాహన కార్యా క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వే క్షన్ 2021 లో భాగంగా విశాఖ నగరాన్ని ప్రథమ స్థానములో నిలుపుటకు గాను అందరూ సహకరించాలని కోరారు. ప్రతీ ఇంటి నుంచి చెత్తను తడి పొడి హానికరమైన వ్యర్థాలు గా వేరు చేసి పారి శు ద్ధ్య సిబ్బంది కి అందజేయాలని తెలియజేశారు.అలాగే ఇంటి వద్దనే సేంద్రియ ఎరువు తయారు చేసుకొనే విధానాన్ని. వివరించారు ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ ను వాడరాదని ప్లాస్టిక్ సంచుల కు బదులు గా క్లాత్ బ్యాగ్ ,జ్యూట్ బ్యాగ్ లను వాడా లని అలాగే వాటరు ప్యాకెట్ల కు బదులుగా వేడుకల లో స్టీల్ గ్లాస్ లను వాడాలని తెలియజేశారు.మరియు బహిరంగ ప్రదేశాలలో కాలువలలో గెడ్డల్లో చెత్తను వేయరాదని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సానిటరీ ఇన్ స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు , వాలంటీర్ లు సెకరెట్రీ లు పాల్గొన్నారు.

ఈ నెల 21 నుండి భూముల రీసర్వే తహశీల్దార్ రాంబాయి

అచ్యుతాపురం : భూముల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుండి భూములు రీ సర్వే కార్యక్రమం చేపట్టినట్లు తహశీల్దార్ రాంబాయి తెలిపారు . గురువారం మండలం లో సోమవరం పంచాయితీ శివారు జేపి అగ్రహారం గ్రామంలో అధికారులు భూములు రీ సర్వే పై అవగాహన నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ రీసర్వే పై గ్రామాలలో గ్రామసభలు ద్వారా రైతులకు అవగాహన కలిపిస్తున్నామన్నారు .

ఈ సర్వే ద్వారా భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .

రాజధాని రైతులకు అండగా టీడీపీ

పాడేరు (విజయభాను) : అమరావతి రాజధాని రైతులకు టిడిపి పార్టీ అండగా ఉంటుందని అమరావతి రైతుల పోరాటం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద టిడిపి నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు కార్యకర్తలు అమరావతి రాజధాని రైతుల పోరాటానికి మద్దతుగా స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఒకటే రాష్ట్రం ఒకటే రాజధాని అమరావతి నే అని నినాదాలు చేశారు. రాజధాని అమరావతిని కాపాడుకుంటామని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పాలనను ఎండగడతామని అన్నారు.

ఆంగ్లభాష అభ్యసనాన్ని ప్రోత్సహిస్తాం

అమెరికన్ కాన్సులేట్ పబ్లిక్ అఫైర్స్ అధికారి డేవిడ్ మోయర్

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంగ్ల భాష అభ్యసనాన్ని అమెరికాదేశం ప్రోత్సహిస్తుందని అమెరికన్ కాన్సులేట్ జనరల్(హైదరాబాద్) పబ్లిక్ అఫైర్స్ అధికారి డేవిడ్ డబ్ల్యూ మోయర్ అన్నారు. గురువారం ఏయూను సందర్శించిన ఆయన వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా డేవిడ్ మోయర్ మాట్లాడుతూ ఆంధ్రవిశ్వ విద్యాలయంతో విద్య, పరిశోధన సంబంధ భాగస్వామ్యం తాము కోరుకుం టున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాఠశాల స్థాయి నుంచి ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన హర్షదాయకమన్నారు. మహిళా విద్యకు ఆంధ్రవిశ్వవిద్యాలయం అందిస్తున్న ప్రాధాన్యం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా వర్సిటీ పరిపాలనా పదవుల్లో సైతం మహిళా భాగస్వామ్యాన్ని స్వాగతించారు. అనంతరం వర్సిటీలో వివిధ విభాగాలలో జరుగుతున్న పరిశోధనలు, మౌళిక వసతులు, భాగస్వామ్యానికి అనువైన విధానాలను పరిశీలించారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డిఅంతర్జాతీయ విద్యా సంస్థల భాగస్వామ్యాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కోరుకుంటున్నారన్నారు. దేశంలోని అత్యుత్తమ 10 విశ్వవిద్యాలయాలలో ఒకటిగా ఏయూ నిలవాలన్నది ముఖ్యమంత్రి ఆకాంక్ష అని, దీనిని సాకారం చేసే దిశగా తాము కృషిచేస్తున్నామన్నారు. విశాఖలో ఇంజనీరింగ్, మెడికల్, ఫార్మశీ, డిగ్రీ కళాశాలల్లో లక్షలాది మంది విద్యను అభ్యశిస్తున్నారని వివరించారు. ఎడ్యుకేషన్, మెడికల్ హబ్‌గా ఇప్పటికే విశాఖపట్నం ఖ్యాతి గాంచిందని తెలిపారు. రాష్ట్రంలో ఐటి రంగానికి పరిశ్రమల ఏర్పాటుకు చిరునామాగా విశాఖ నగరం నిలుస్తోందన్నారు. ఈ రంగానికి అవసరమైన విలువైన మానవ వనరులను అందించే కేంద్రంగా ఏయూ ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పదవుల్లో 50 శాతం మహిళలకు కేటాయించడం జరిగిందన్నారు. పాఠశాల విద్యలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టిన ఘనత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డికి దక్కుతుందన్నారు. జ్ఞానాన్ని ప్రసరింపచేస్తూ, నిపుణులను తీర్చిదిద్దే వేదికగా ఏయూ నిలుస్తోందని తెలిపారు.

ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ ఏయూ ప్రగతిని, ప్రత్యేకతలను వివరించారు. ఏయూలో ప్రత్యేకంగా ఐపిఆర్ చెయిర్‌ను ఏర్పాటు చేసామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రోత్సహిస్తూ అందిస్తున్న జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాలను డేవిడ్ మోయర్‌కు తెలియజేశారు. ఈ పథకాల ఫలితంగా గ్రామీణ విద్యార్థులు సైతం నాణ్యమైన ఉన్నత విద్యను పొందడం సాధ్యపడుతోందని వివరించారు.

కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, ప్రిన్సిపాల్స్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, పి.రాజేంద్ర కర్మార్కర్, ఎస్.సుమిత్ర, ఎస్.కె భట్టి, ఆచార్య భాస్కర రెడ్డి, ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, ఆచార్య చల్లా రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. ఆ సందర్భంగా డేవిడ్ మోయర్‌ను ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి సత్కరించారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలనేది ఆయన ఉద్దేశం

అమరావతి : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నక్క జిత్తులను ప్రయోగిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత ధ్వజమెత్తారు. అమరావతి ప్రాంతంలో శాంతిభద్రతలకు భంగం కలిగించాలన్నది ఆయన ప్లాన్ అని మండిపడ్డారు. ఈ మేరకు మంత్రి సుచరిత గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. తుళ్లూరులో నేటి చంద్రబాబు సభకు పోలీసులు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. చంద్రబాబు కాన్వాయ్ రూట్‌ను కూడా పోలీసులకు ఇచ్చారని, ఆ రూట్లో పోలీసులు అన్ని రకాలుగా నిన్ననే భద్రతా ఏర్పాట్లు చేశారన్నారు. ఇప్పుడు ఆకస్మికం గా చంద్రబాబు తన రూట్‌ను మార్చుకుని వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రాజధానులకు మద్దుతుగా కార్యక్రమాలు చేస్తున్న వారి వైపుగా తాను వెళ్లాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దీని ద్వారా ఘర్షణలు జరగాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలనేది చంద్రబాబు ఉద్దేశమని అన్నారు. రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితులు ఉండకూడదని చంద్రబాబు కంకణం కట్టుకున్నారని దుయ్య బట్టారు. ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలను అందరూ ఖండించాలని సూచిం చారు. చంద్రబాబు ముందు తన విషపు ఆలోచనలను విడిచిపెట్టాలని, శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులకు సహకరించాలని కోరారు.

వ్యవసాయేతర రిజిస్ట్రేషన్లపై హైకోర్టు కీలక ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రంలో వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్లపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రక్రియలో ఆధార్ వివరాలు తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సాఫ్ట్‌వేర్‌లో ఆధార్ కాలమ్ తొలగించే వరకు స్లాట్ బుకింగ్, పీటీఐఎన్ నిలిపివేయాలని సూచించింది. కులం, కుటుంబ సభ్యుల వివరాలు కూడా తొలగించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. రిజిస్ట్రేషన్ ప్రకియలో ఇతర గుర్తింపు పత్రాలు అడగొచ్చని.. ఆధార్ వివరాలు మాత్రం సేకరించవద్దని స్పష్టం చేసింది. ఎలాంటి చట్టం లేకుండా ధరణిలో ఆస్తుల నమోదుతోపాటు కులం, ఆధార్ వివరాలు అడగటాన్ని సవాలు చేస్తూ న్యాయవాదులు కె.సాకేత్, ఐ.గోపాల్‌శర్మ మరికొందరు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై హైకోర్టు విచారణ చేపట్టింది.

న్యాయస్థానానికి ఇచ్చిన హామీని ప్రభుత్వం ఉల్లంఘించిందని.. తెలివిగా ప్రజల సున్నితమైన సమాచారం సేకరిస్తే అంగీకరించబోమని హైకోర్టు వ్యాఖ్యానించింది. ప్రజల వ్యక్తిగత సమాచార భద్రతపైనే తమ ఆందోళన అని.. సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి సమర్పించాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను జనవరి 20కి వాయిదా వేసింది.

అప్పన్న హుండీ లెక్కింపు 1 కోటి 75 లక్షల భారీ ఆదాయం

సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి హుండీ లెక్కింపు కార్యక్రమం గురువారం నాడు ఆలయ

ఈ ఓ వి త్రినాథ్ రావు ఆధ్వర్యంలో చేపట్టారు భక్తులు స్వామికి 44 రోజులకు గాను నగదు రూపంలో 1కోటి 75లక్షల79వేల రూపాయలు సమర్పించ గా బంగారం 208 గ్రాములు వెండి 11 కేజీ ల 400 గ్రాములు సమర్పించ గా యూ ఎస్ ఏ డాలర్లు 115 కెనడా 10 డాలర్లు బాక్స్ వానా 20 పులు బ్యాంక్ ఆఫ్ మలేసియా 2ఆర్ ఎం యూ ఏ ఈ 25 దీరంస్ విదేశీ కరెన్సీ రూపంలో సమర్పించారు.

ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు స్వచ్ఛంద సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కల్పవల్లికి భక్తనీరా'జనం'

విశాఖపట్నం : మొదటి మార్గశిర లక్ష్మీ వారం బురుజుపేటలో వేంచేసియున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మార్గశిరమాసోత్స వములలో మొదటి లక్ష్మీ వారం అగుటచే ప్రారంభంగా బుదవారం అర్ధరాత్రి గం.. 12.05 ని. లకు వేదమంత్రముల నడుము, నాదస్వర సుస్వరములతో ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తేది. 16-12-2020 రాత్రి తెల్లవారితే లక్ష్మీ వారం గం.. 12.05 ని. లకు మొదటి పూజలో విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్, ఉపకలెక్టర్, కార్యనిర్వాహణాధికారిణి శ్రీమతి యస్. జె. మాధవి పాల్గొన్నారు మరియు పూజ అనంతరము భక్తులకు అమ్మవారి దర్శనాలు కల్పించుట జరిగినది.

ఈ మార్గశిరమాసోత్సవములు సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వేలాది మంది భక్తులకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పరేషన్ వారి సహకారముతో మంచినీరు సరఫరా చేయుట జరిగినది. అన్న ప్రసాద వితరణ భక్తులు సమర్పించిన విరాళంతో 1000 మందికి ప్యాకెట్ రూపంలో కోవిడ్-19 నిబందనలను అనుసరించి పంపిణీ చేయుట జరిగినది మరియు భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలుగ కుండా క్యూలైన్సు నందు త్రాగునీరు పంపిణీ చేయుట జరిగినది. భక్తులు శ్రీ అమ్మవార్ని త్వరితంగా దర్శించుకొన్నందుకు & ఎటువంటి యిబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయుట జరిగినది. నేడు శ్రీ అమ్మవార్ని సి.ఎం.ఆర్ అధినేత మావూరి వెంకటరమణ దంపతులు దర్శించుకున్నారు. ఉచిత వైద్య శిభిరం: డి.ఏం. & హెచ్.ఓ. వారి ఆదేశములతో నగరంలో గల గాయత్రి హాస్పిటల్ వారు భక్తులకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ రోజు సాయంత్రం 6.00 గం..ల వరకు సుమారు 15000 మంది భక్తులు శ్రీ అమ్మ వార్ని దర్శించుకున్నారు.

పెట్టుబడుల ఆకర్షణకు జపాన్ డెస్క్

విశాఖపట్నంలో 10 లక్షల చదరపు అడుగుల్లో 'జపనీస్ ఎన్‌క్లేవ్'

జపాన్ భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మరో జపాన్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌కు శ్రీకారం చుడుతున్నట్లు పరిశ్రమలు, ఐటి, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి వెల్లడించారు. డీపీఐఐటీ, సీఐఐ ఆధ్వర్యంలో జరిగిన జపాన్ భాగస్వామ్య సదస్సులో ఆయన పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ భాగస్వామ్య సదస్సులో కేంద్ర డీపీఐఐటీ శాఖ కార్యదర్శి గురు ప్రసాద్ మోహపాతర, రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్ రవీన్, ఈడీ ప్రతాప్ రెడ్డి, జపాన్‌కు చెందిన ఎకనమీ, ట్రేడ్, పరిశ్రమల శాఖ (ఎంఈటీఐ) వైస్ మంత్రి సన్ షిగెహిరో టనక, జపాన్ ఎక్స్టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జేఈటీఆర్‌వో సీఐఐ వైస్ ఛైర్మన్ విక్రమ్ కిర్లోస్కర్, జపాన్ భారత అంబాసిడర్ సంజయ్ కె వర్మ, సీఐఐ ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ, ఎప్పటి నుంచో జపాన్‌తో ఆంధ్రప్రదేశ్‌కు మంచి అనుబంధం ఉందని పేర్కొన్నారు. విశాఖలో 10 లక్షల చదరపు అడుగుల్లో జపనీస్ ఎన్‌క్లేవ్ నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. చైనా నుంచి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే జపాన్ కంపెనీలకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తామన్నారు. పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేకంగా 'జపాన్ డెస్క్ ఏర్పాటు' చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఏపీలో ఏటీసీ టైర్స్, యొకొహొమా గ్రూప్ వంటి ప్రఖ్యాత పరిశ్రమలు ఉన్నాయన్నారు. ఒక్క వాహనాల టైర్ల తయారీలోనే రెండువేల మందికి ఉపాధి, యువతకు శిక్షణ అందించేందుకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీసిటీలో జపాన్ ఇండస్ట్రియల్ టౌన్ షిప్ భారీ స్థాయిలో ఏర్పాటయ్యిందన్నారు. వైజాగ్- చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (వీసీఐసీ) అభివృద్ధిలో భాగంగా మరో జపాన్ పారిశ్రామిక టౌన్ షిప్‌కు ప్రతిపాదించామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కిపైగా జపాన్ కంపెనీల పెట్టుబడులు పెట్టాయన్నారు. కోల్‌కతా నుంచి కన్యాకుమారి వరకు వున్న 2,500 కి.మీ తూర్పు తీర ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ఈస్ట్‌కోస్ట్ ఎకనామిక్ కారిడార్‌ను మూడు దశల్లో అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందని,అందులో భాగంగా తొలి దశలో విశాఖ చెన్నై కారిడార్ అభివృద్ధి జరగనుందని వెల్లడించారు.

జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజన్సీ నేతృత్వంలో కృష్ణపట్నం కేంద్రంగా నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ మెంట్ , ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్(ఎన్ఐసీడీఐటీ) భాగస్వామ్యం ద్వారా చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్(సీబీఐసీ) అభివృద్ధికి 1300 కోట్ల నిధులు కేటాయింపులు జరిగాయని పేర్కొన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలో పరిశ్రమలను ఆదుకోవడం కోసం కోవిడ్-19 సమయంలో ఆత్మనిర్భర్ సహా పలు కీలక సంస్కరణలు ప్రవేశపెట్టారని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వృద్ధిలో జపాన్ పాత్ర ఎంతో కీలకమని, రాష్ట్రంతో జపాన్‌కు బలమైన సంబంధాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని ఏడాదిన్నర ప్రభుత్వంతో మరింత అనుబంధం ఏర్పడిందని మంత్రి గౌతమ్‌రెడ్డి పేర్కొన్నారు.

తొలి రోజు రక్షణాత్మకం

233/6తో నిలిచిన టీమ్‌ఇండియా

అడిలైడ్: తొలి సెషన్లో ఆసీస్ బౌలర్ల ఆధిపత్యం. రెండో సెషన్లో టీమ్‌ఇండియా బ్యాట్స్‌మెన్ పోరాటం. మూడో సెషన్లో జోరు పెంచిన సారథి, ఉపసారథి నిష్క్రమణ.. కంగారూల పైచేయి. ఇదీ స్థూలంగా ఆస్ట్రేలియా, భారత్ డే/నైట్ టెస్టు మొదటి రోజు ఆట. గులాబి పోరులో మెరుపులు మెరిపిస్తుందనుకున్న భారత్ తొలిరోజు, గురువారం పూర్తిగా రక్షణాత్మకంగా ఆడింది. ఆట ముగిసే సరికి 6 వికెట్ల నష్టానికి 233 పరుగులు చేసింది. రవిచంద్రన్ అశ్విన్ (15 బ్యాటింగ్), వృద్ధిమాన్ సాహా (9 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు తొలి ఇన్నింగ్స్‌లో శుభారంభం దక్కలేదు. పరుగుల ఖాతా తెరవకముందే వికెట్ చేజార్చుకుంది. సన్నాహక మ్యాచులోనే విఫలమైన ఓపెనర్ పృథ్వీషా (0) మిచెల్ స్టార్క్ విసిరిన ఇన్నింగ్స్ రెండో బంతికే క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. రెండు బౌండరీలు బాదిన మయాంక్ అగర్వాల్ (17బీ 40 బంతుల్లో 2ఐ4) సైతం ఎక్కువ సేపు క్రీజులో నిలవలేదు. జట్టు స్కోరు 32 వద్ద కమిన్స్ వేసిన 18.1వ బంతికి వికెట్ చేజార్చుకున్నాడు. అయితే పుజారాతో కలిసి రెండో వికెట్‌కు అతడు 32 పరుగుల భాగస్వామ్యం అందించాడు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com